ప్రజాశక్తి

బుధవారం 22 నవంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అసలేం జరుగుతోంది ?

హెటిరో ఏర్పాటు చేస్తున్న పైపులైన్లు ఇవే..

- హెటిరో రెండో పైపులైన్ నిర్మాణ ప్రాంతంపై వీడని అనుమానాలు
- స్థల నిర్ధారణ చేయని రెవెన్యూ, అటవీశాఖ అధికారులు
- ఎలైన్‌మెన్ కాపీని బయటపెట్టని సదరు కంపెనీ

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

హెటిరో డ్రగ్స్ కంపెనీ రెండో పైపులైన్ పనులపై వచ్చిన ఫిర్యాదుపై ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక లేకపోవడం విమర్శలకు, పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ, అటవీశాఖ స్థలాల్లో పైప్‌లైన్ నిర్మాణ పనులు హెటిరో చేపడుతోందని కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ, అటవీ శాఖాధికారుల దృష్టికి ఇప్పటికే సిపిఎం తీసుకెళ్లింది. ప్రస్తుతం హెటిరో చేపడుతున్న నిర్మాణ పనుల ఎలైన్‌మెంట్ వివరాలు తెప్పించుకొని సర్వే చేయిస్తామని రెండు శాఖల అధికారులూ కొంతకాలం చెప్పుకొచ్చారు. ప్రభుత్వ స్థలాల్లో పైపులైన్ నిర్మాణ పనులు చేపడితే ఆ పనులు నిలిపివేసి, కేసులు నమోదుచేస్తామని అన్నారు. అయితే, ప్రభుత్వ స్థలాల్లో సదరు కంపెనీ పైప్‌లైన్ నిర్మిస్తోందని సిపిఎం ఫిర్యాదుచేసి పది రోజులవుతున్నా పైప్‌లైన్ నిర్మాణ స్థలం ఎవరిదనేది ఇంతవరకు రెవెన్యూ, అటవీశాఖలు తేల్చి చెప్పలేకపోయాయి. పైప్‌లైన్ తమ స్థలంలో నిర్మిస్తున్నామని హెటిరో కంపెనీ ప్రచారం చేసుకుంటోంది. కానీ ప్రభుత్వ స్థలంలో పైప్‌లైన్‌ను హెటిరో నిర్మించడం లేదని ప్రభుత్వ అధికారులు ఈ నాటికీ చెప్పలేకపోతున్నారు.

సముద్రం నుంచి కంపెనీ వైపు వేసుకొని వస్తున్న పైప్‌లైన్ స్థలం హెటిరోకు ఎప్పుడు, ఎలా దఖలు పడిందో రెవెన్యూ, అటవీ శాఖాధికారులకు తెలియకుండా వుండదు. పోనీ... ఇంతవరకు తెలియక పోయినా, ప్రస్తుతం పైప్‌లైన్ నిర్మిస్తున్న స్థలం ఎవరిదనేది తెలుసుకోవడం ఆ శాఖలకు పెద్ద కష్టమేమీకాదు. బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడైన పార్థసారధిరెడ్డి హెటిరో గ్రూపు ఛైర్మన్ కావడంతో అధికారులెవరూ కంపెనీ ఉల్లంఘనల జోలికి వెళ్లడంలేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అందుకనే, సర్వే పేరుతో పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యే వరకూ కాలయాపన చేయాలని అధికారులు చూస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామ రెవెన్యూ అధికారి (విఆర్ఒ) ఆ గ్రామంలోని ఏ సర్వే నెంబర్‌లోని ఎంత విస్తీర్ణంలో, ఏ స్వభావం కలిగిన ప్రభుత్వ భూమి వుందో చెప్పగలుగుతారు. అయినా పైప్‌లైన్ ఎలైన్‌మెంట్ లేకపోవడంతో సర్వే చేయలేకపోతున్నామంటూ రెవెన్యూ, అటవీశాఖల అధికారులు కాలం నెట్టుకురావడం గమనార్హం.

స్థానికులేంటున్నారు ?

హెటిరో కంపెనీ డిశ్చార్జ్ పాయింట్ నుంచి సముద్రం వరకు 2.3 కిలోమీటర్లలో వేసే పైప్‌లైన్‌లో కొంతభాగం ప్రభుత్వ, అటవీ శాఖల స్థలమని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ స్థలాల్లో రెండో పైప్‌లైన్ నిర్మాణ మిగతా 2లో..

ఘటనా స్థలం వద్ద మీడియాతో మాట్లాడుతున్న వైవి.సుబ్బారెడ్డి

పరిశీలనలు.. పరామర్శలు

- ఫిషింగ్ హార్బర్‌కు తరలివెళ్లిన రాజకీయ పార్టీల నేతలు
- రెండు రోజులైనా ప్రమాదంపై రాని స్పష్టత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, కలెక్టరేట్ : విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియ రాలేదు. ఘటనపై నేటికీ భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా సంఘటనకుగల కారణాలను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఐదుగురు సభ్యులతో కమిటీని వేశారు. బుధవారానికి ఆ కమిటీ నివేదిక సమర్పించనుంది. మరోవైపు అగ్ని ప్రమాదంలో బోట్లు కాలిపోయి తీవ్రంగా నష్టపోయిన మత్స్యకారులను వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి నేతలు మంగళవారం పరామర్శించారు. హార్బర్ ప్రాంతంలో ప్రమాద స్థలాన్ని పరిశీలించేందుకు పెద్ద ఎత్తున నాయకులు, ప్రజలు తరలిరావడంతో ఆ ప్రాంతంలో హడావుడి వాతావరణం కనిపించింది.

ప్రమాద కారకులపై చర్యలు తీసుకుంటాం : వైవి.సుబ్బారెడ్డి

ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు అగ్ని ప్రమాదానికి గురై భారీగా నష్టం జరిగిన వ్యవహారంలో ప్రమాద కారకులను గుర్తించి చర్యలు తీసుకోనున్నట్టు వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఏడుగురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారని మిగతా 2లో..

అంతర జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

▶ వార్త 3లో..

కార్మిక, కర్షక మహాధర్నాకు తరలిరావాలి

▶ వార్త 5లో..

భారత్, ఆసీస్ టి - 20 మ్యాచ్‌కు పటిష్ట ఏర్పాట్లు

▶ వార్త 2లో..

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వంటావార్పు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

కొనసాగిన మున్సిపల్ కార్మికుల నిరసనలు

విశాఖలో వంటావార్పు - అనకాపల్లిలో ధర్నా

వార్త 6లో..

పారిశ్రామిక ప్రగతికి నదీ జలాల రవాణా కీలకం

సిఐఐ పోర్ట్స్, మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టేషన్ కాన్ఫరెన్స్‌లో పలువురు వక్తలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో ఆర్థిక, పారిశ్రామిక ప్రగతికి నదీ జలాల ద్వారా సరుకుల రవాణాకు ప్రాధాన్యమివ్వడం వల్ల లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించుకోవచ్చని పలువురు పారిశ్రామిక వేత్తలు, పారిశ్రామిక సంస్థలకు చెందిన ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. మంగళవారం ఉదయం విశాఖలోని నోవటల్ హోటల్‌లో కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఎపి ఆధ్వర్యాన 'పోర్ట్స్, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ ట్రాన్స్‌పోర్టేషన్' అన్న అంశంపై రెండు సెషన్లుగా సదస్సు జరిగింది. పలు రంగాలకు చెందిన పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రావణ్ షిప్పింగ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి సాంబశివరావు పేనల్ చర్చలకు అధ్యక్షత వహించారు.

అభివృద్ధిలో పోర్టులు, లాజిస్టిక్స్ పాత్ర : లాల్ కృష్ణ

సిఐఐ విశాఖపట్నం ఛైర్మన్ డాక్టర్ పిపి.లాల్ కృష్ణ మాట్లాడుతూ అభివృద్ధికి గేట్‌వేగా విశాఖ ఉండడంతో వ్యాపారం, పెట్టుబడులకు వ్యూహాత్మక ప్రాధాన్యత ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉపాధి, ఆర్థికాభివృద్ధికి విశాఖ కేంద్రంగా నిలిచిందని, ఎపి ప్రభుత్వం అందుకు తగ్గ సహకారాన్ని అందిస్తోందని కొనియాడారు. సిఐఐ కన్వీనర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్స్ పేనల్) జి.సాంబశివరావు మాట్లాడుతూ భవిష్యత్‌లో లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి కావాలంటే రోడ్లు, కారిడార్‌లు రవాణాకు విస్తరించి ఉండాలని, పార్కింగ్ సదుపాయాలు డిమాండ్‌కు తగ్గట్టు ఉండాలని సూచించారు. గతంలో ఇండస్ట్రియల్ ఏరియా ఎల్‌పిజి, పెట్రోలింగ్ క్రూడాయిల్ వాహనాలతో విశాఖ రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందిగా ఉండేదని, పదేళ్లలో చాలా మార్పు వచ్చిందని, పైప్‌లైన్ ద్వారా రవాణా జరిగి ఇబ్బందులు చాలా వరకూ తొలగాయని అన్నారు. దేశంలో పారిశ్రామిక ప్రాజెక్టులకు ప్రభుత్వాలు ప్రాధాన్యం మిగతా 2లో..

సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులు

మొదటి పేజీ తరువాయి..

అసలేం జరుగుతోంది ?

పనులు చేపట్టడంలేదని చెబుతున్న హెటిరో ప్రతినిధులు నిర్మాణ పనుల ఎలైన్‌మెంట్ కాపీని రహస్యంగా వుంచుతున్నారు. ఆ కాపీని పరిసర సచివాలయ కార్యాలయాల్లో ప్రదర్శించినా అనుమానాలు కొంతవరకు తొలగే అవకాశముండేది. కానీ కంపెనీ ఆ పని చేయడం లేదు.

పరిశీలనలు.. పరామర్శలు

చెప్పారు. మంగళవారం ఫిషింగ్ హార్బర్ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన ప్రమాదంలో దగ్ధమైన బోట్లను పరిశీలించారు. బోట్లు యజమానులను, బాధిత మత్స్యకారులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హుదూద్ తుపానులో ఫిషింగ్ హార్బర్‌లో మునిగిపోయిన బోట్లను ఇప్పటికీ బయటకు తీయలేదని, అందువల్ల జెట్టీల వద్ద బోట్లు పార్కింగ్ సమస్య ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు పాల్గొన్నారు.

హార్బర్‌లో రక్షణ ఏదీ : టిడిపి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రభుత్వ ఆధీనంలో ఉన్న హార్బర్‌కు రక్షణ లేకుండా పోయిందని టిడిపి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బోట్లు నష్టపోయిన వారికి నూరు శాతం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఆయన ఫిషింగ్ హార్బర్‌కు వచ్చి ప్రమాదంలో బోట్లు కాలిపోయిన ప్రదేశాన్ని సందర్శించారు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొన్నారు.

న్యాయం చేస్తాం : బిజెపి ఎంపీ జివిఎల్

ప్రమాదంపై కేంద్ర మంత్రి రూపాలాతో మాట్లాడానని, నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం చేస్తామని ఆయన చెప్పారని బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు అన్నారు. ఆయన ప్రమాద స్థలాన్ని పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

కొత్త బోట్లు ఇవ్వాలి : జనసేన నేత బొలిశెట్టి

మత్స్యకారులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడమే సరిపోదని, కొత్త బోట్లును వెనువెంటనే తయారుచేసి ఇవ్వాలని జనసేన పార్టీ పర్యావరణ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ కోరారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

పారిశ్రామిక ప్రగతికి నదీ జలాల రవాణా కీలకం

ఇవ్వాలన్నారు.

వైజాగ్ పోర్టు, ఎన్‌హెచ్‌ఎఐ కృషితో సమస్యలు పరిష్కారం : కాంకర్ జిఎం కెవిఎస్ఆర్‌కె కిశోర్

మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కు, విశాఖలో ఏర్పాటయిన తొలిరోజుల్లో కొన్ని లాజిస్టిక్ సమస్యలుండేవని వైజాగ్ పోర్టు, నేషనల్ హైవే అథారిటీ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఫ్లై ఓవర్లు షీలానగర్ వరకూ రావడం వల్ల కాంకర్ బిజినెస్ సజావుగా సాగుతోందని కాంకర్ జిఎం కెవిఎస్ఆర్‌కె.కిశోర్ తెలిపారు. తూర్పు కోస్తా రైల్వే అధికారి దిబ్బంజన్ రాయ్ మాట్లాడుతూ ఎపిలో పారిశ్రామిక ప్రగతికి అవసరమైన సహకారం తూర్పుకోస్తా రైల్వే నుంచి అందిస్తున్నామన్నారు.

ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్‌తో ప్రగతి: ఎస్‌వికె రెడ్డి

పర్యావరణ సహిత రవాణా కోసం నదుల ద్వారా సరుకు రవాణా చేయడం వల్ల ఆర్థిక భారాలు 80 శాతం (రోడ్డు, రైల్వే) కంటే తగ్గిపోతాయని ఎపి ఇన్‌లాండ్ వాటర్‌వేస్ సిఇఒ ఎస్‌వికె.రెడ్డి వెల్లడించారు. 125 ట్రక్కులు రోడ్డుపై ఎంత సరకు రవాణా చేస్తాయో ఒక వెసెల్‌తో ఇన్‌లాండ్ వాటర్ ద్వారా గమ్యస్థానానికి అలానే సరుకును చేర్చవచ్చని ఉదాహరణగా చెప్పుకొచ్చారు.

రోడ్ల విస్తరణ, అభివృద్ధికి చర్యలు: డిటిసి రాజారత్నం

విశాఖపట్నం డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ జిసి రాజారత్నం మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.

మరో ఘాట్ రోడ్డు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలని : సింహాచలం దేవస్థానం పై నుంచి కిందకు దిగేందుకు వీలుగా మరో ఘాట్ రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే దేవస్థానం అధికారులు రెండు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే తొలి పావంచా నుంచి కొండపైకి ప్రస్తుతం ఉన్న రహదారిని దశావతారం జంక్షన్ నుంచి 2.5 కిలోమీటర్ల మేర విస్తరించేందుకు ప్రణాళికలు రచించారు. ఈ మేరకు వాటి సాధ్యాసాధ్యాలపై వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ స్థానిక వివిఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు.

భారత్, ఆసీస్ టి - 20 మ్యాచ్‌కు పటిష్ట ఏర్పాట్లు

పి.ఎం.పాలెం : ఎసిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియంలో గురువారం జరగనున్న ఇండియా - ఆస్ట్రేలియా తొలి టి-20 అంతర్జాతీయ మ్యాచ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ మల్లికార్జున, సిపి రవిశంకర్, ఎసిఎ కార్యదర్శి ఎస్ఆర్.గోపీనాథ్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ మ్యాచ్‌ను దృష్టిలో ఉంచుకొని మంగళవారం పి.ఎం.పాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఎసిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియంలో వారు ఆర్గనైజింగ్ కమిటీ ఆఖరి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ట్రాఫిక్ విభాగంలో సమస్యలు తలెత్తకుండా డిఎస్‌పి స్థాయి అధికారులను నియమించామని సిపి రవిశంకర్ పేర్కొన్నారు. ఫుడ్‌స్టాళ్లలో నిర్దేశించిన ధరలకే అన్నింటినీ విక్రయించేలా చర్యలు చేపడతామని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు.

మహారాజశ్రీ తణుకు స్పెషల్ మెజిస్ట్రేట్ జడ్జి వారి కోర్టులో

సిఆర్‌ఎల్ ఎం.పి. నెం. 2384 ఆఫ్ 2023
సిఆర్‌ఎల్ ఎం.పి. నెం. 2387 ఆఫ్ 2023
ఇన్ సి.సి. నెం. 1074 ఆఫ్ 2017

Between:
గాజుల నాగేశ్వరరావు -కంప్లయింట్
అండ్
1. శ్రీ వీర జగన్నాథ ఎడ్యుకేషనల్ సొసైటీ, బై ఇట్స్ సెక్రటరీ జి.బి.నాయుడు (ఏ-1) డైడ్ ఆన్ 23-05-2021, రిప్ బై ద ప్రెసిడెంట్ సెక్రటరీ జి.హేమచంద్ (ఏ-3)
-రెస్పాండెంట్/ *accused*
2. జి.బి.నాయుడు (డైడ్) అండ్ అదర్స్
-రెస్పాండెంట్/ ఎక్యూయూస్ట్
3. గొన్న హేమచంద్ అండ్ 11 అదర్స్
-రెస్పాండెంట్స్/ ప్రపోజ్‌డ్ *accusesd*

09. సేనాపతి వెంకట సత్య ఈశ్వరరావు, ఫాదర్ ఆఫ్ నాట్ నోన్, హౌస్ నెం. 4-70, చౌదువాడ, కె.కొత్తపాడు, విశాఖపట్నం.
14. యెర్ర వెంకట కృష్ణప్రసాద్, ఫాదర్ ఆఫ్ నాట్ నోన్, హౌస్ నెం. 57-27-07, ఓల్డ్ ఐటిఐ, విశాఖపట్నం.

కంప్లయింట్ దాఖలు చేసిన ప్రకటన

పై నెంబర్ గ్రంధంలో 2వ accused చనిపోయినందున సొసైటీకి సంబంధించిన సెక్రటరీ, వైస్-ప్రెసిడెంట్ మరియు మిమ్ములను రెస్పాండెంట్స్‌గా చేర్చమని మరియు కంప్లయింట్ అబేట్మెంట్ సెట్-అ సైడ్ చేయమని పిటిషన్ దాఖలు చేసి వున్నందున, అందులో మిమ్మల్ని 9, 14వ రెస్పాండెంట్స్‌గా చూపించి పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీరు **30-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఐనంపూడి కామేశ్వరరావు
తణుకు **ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి**
ది.21-11-2023 అడ్వకేట్స్, తణుకు

మహారాజశ్రీ తణుకు స్పెషల్ మెజిస్ట్రేట్ జడ్జి వారి కోర్టులో

సిఆర్‌ఎల్ ఎం.పి. నెం. 2385 ఆఫ్ 2023
సిఆర్‌ఎల్ ఎం.పి. నెం. 2388 ఆఫ్ 2023
ఇన్ సి.సి. నెం. 1075 ఆఫ్ 2017

Between:
గాజుల నాగేశ్వరరావు -కంప్లయింట్
అండ్
1. శ్రీ వీర జగన్నాథ ఎడ్యుకేషనల్ సొసైటీ, బై ఇట్స్ సెక్రటరీ జి.బి.నాయుడు (ఏ-1) డైడ్ ఆన్ 23-05-2021, రిప్ బై ద ప్రెసిడెంట్ సెక్రటరీ జి.హేమచంద్ (ఏ-3)
-రెస్పాండెంట్/ *accused*
2. జి.బి.నాయుడు (డైడ్) అండ్ అదర్స్
-రెస్పాండెంట్/ ఎక్యూయూస్ట్
3. గొన్న హేమచంద్ అండ్ 11 అదర్స్
-రెస్పాండెంట్స్/ ప్రపోజ్‌డ్ *accusesd*

09. సేనాపతి వెంకట సత్య ఈశ్వరరావు, ఫాదర్ ఆఫ్ నాట్ నోన్, హౌస్ నెం. 4-70, చౌదువాడ, కె.కొత్తపాడు, విశాఖపట్నం.
14. యెర్ర వెంకట కృష్ణప్రసాద్, ఫాదర్ ఆఫ్ నాట్ నోన్, హౌస్ నెం. 57-27-07, ఓల్డ్ ఐటిఐ, విశాఖపట్నం.

కంప్లయింట్ దాఖలు చేసిన ప్రకటన

పై నెంబర్ గ్రంధంలో 2వ accused చనిపోయినందున సొసైటీకి సంబంధించిన సెక్రటరీ, వైస్-ప్రెసిడెంట్ మరియు మిమ్ములను రెస్పాండెంట్స్‌గా చేర్చమని మరియు కంప్లయింట్ అబేట్మెంట్ సెట్-అ సైడ్ చేయమని పిటిషన్ దాఖలు చేసి వున్నందున, అందులో మిమ్మల్ని 9, 14వ రెస్పాండెంట్స్‌గా చూపించి పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీరు **30-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఐనంపూడి కామేశ్వరరావు
తణుకు **ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి**
ది.21-11-2023 అడ్వకేట్స్, తణుకు

మహారాజశ్రీ తణుకు స్పెషల్ మెజిస్ట్రేట్ జడ్జి వారి కోర్టులో

సిఆర్‌ఎల్ ఎం.పి. నెం. 2383 ఆఫ్ 2023
సిఆర్‌ఎల్ ఎం.పి. నెం. 2386 ఆఫ్ 2023
ఇన్ సి.సి. నెం. 1061 ఆఫ్ 2017

Between:
గాజుల నాగేశ్వరరావు -కంప్లయింట్
అండ్
1. శ్రీ వీర జగన్నాథ ఎడ్యుకేషనల్ సొసైటీ, బై ఇట్స్ సెక్రటరీ జి.బి.నాయుడు (ఏ-1) డైడ్ ఆన్ 23-05-2021, రిప్ బై ద ప్రెసిడెంట్ సెక్రటరీ జి.హేమచంద్ (ఏ-3)
-రెస్పాండెంట్/ *accused*
2. జి.బి.నాయుడు (డైడ్) అండ్ అదర్స్
-రెస్పాండెంట్/ ఎక్యూయూస్ట్
3. గొన్న హేమచంద్ అండ్ 11 అదర్స్
-రెస్పాండెంట్స్/ ప్రపోజ్‌డ్ *accusesd*

09. సేనాపతి వెంకట సత్య ఈశ్వరరావు, ఫాదర్ ఆఫ్ నాట్ నోన్, హౌస్ నెం. 4-70, చౌదువాడ, కె.కొత్తపాడు, విశాఖపట్నం.
14. యెర్ర వెంకట కృష్ణప్రసాద్, ఫాదర్ ఆఫ్ నాట్ నోన్, హౌస్ నెం. 57-27-07, ఓల్డ్ ఐటిఐ, విశాఖపట్నం.

కంప్లయింట్ దాఖలు చేసిన ప్రకటన

పై నెంబర్ గ్రంధంలో 2వ accused చనిపోయినందున సొసైటీకి సంబంధించిన సెక్రటరీ, వైస్-ప్రెసిడెంట్ మరియు మిమ్ములను రెస్పాండెంట్స్‌గా చేర్చమని మరియు కంప్లయింట్ అబేట్మెంట్ సెట్-అ సైడ్ చేయమని పిటిషన్ దాఖలు చేసి వున్నందున, అందులో మిమ్మల్ని 9, 14వ రెస్పాండెంట్స్‌గా చూపించి పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీరు **30-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఐనంపూడి కామేశ్వరరావు
తణుకు **ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి**
ది.21-11-2023 అడ్వకేట్స్, తణుకు

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
F.D.I.A. 97/2016 in O.S. 35/1992

Between:
కాదాంబరి సరోజినీ దేవి ...పిటీషనర్
మరియు
గుడ్ల శ్రీ వేంకటేశ్వర్లు @ కంభం శ్రీ వెంకటేశ్వర్లు అండ్ ఇతరులు ...రెస్పాండెంట్స్
టు :
10వ రెస్పాండెంట్ : **మిడతల రాజు,** S/o. మరియన్, హిందూ, విశాఖపట్నం, విశాఖ జిల్లా, విశాఖ JCJC కోర్టు పరిధి.

పై పిటీషన్‌లో పిటీషనర్ గారు మీ మీద దాఖలు చేసుకున్న ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో మీరు 10వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల ఫైనల్ డిక్రీ పిటీషన్ లాట్లు వేయుటకు **ది.29-11-2023న** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజున **ఉదయం** గం. **10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ వకీలు గారి ద్వారా గానీ హాజరు అయ్యి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్‌లో మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడినది ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కవివారి వీధి,
ది.21-11-2023 పిఠాపురం. సెల్: 9848006149

IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM. I.A. 123/2018, O.S. 103/2011.

Between:-
Md. Gulam Rasool and others.
......Petitioners/Plaintiffs.
And:-
Sheik Shajahan and others.
.....Respondents/Defendants.

Notice to

R-1). Sheik Shajahan, S/o Late Beesabeebi, Kancharapalem, Visakhapatnam.

R-3). Sheik Shazada, S/o Late Beesabeebi, Kancharapalem, Visakhapatnam.

R-4). Sheik Noorjahan, W/o Late Razack, Kancharapalem, Visakhapatnam.

Please take notice that the petitioners filed the above I.A. 123/2018 against you and sent notices several times, but you did not receive the same, and as such the above said petition is posted to 4.12.2023 by the above said court.

You are hereby required to be present either in person or thorough your advocate and submit your contest if any on **4.12.2013 at 10.30. A.M.** before the above said Honorable court, failing which the matter will be determined in your absence.

J. BHEEMASENARAO,
ADVOCATE FOR PETITIONERS.
VIZIANAGARAM.
Cell No. 9441053628.

IN THE HONOURBLE COURT OF SENIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM. I.A. 152/2015, O.S. 103/2011.

Between:-
Md. Gulam Rasool and others.
.....Petitioners/Plaintiffs
And:-
Sheik Shajahan and others.
......Respondents/Defendants.

Notice to

R-1). Sheik Shajahan, S/o Late Beesabeebi, Kancharapalem, Visakhapatnam.

R-3). Sheik Shazada, S/o Late Beesabeebi, Kancharapalem, Visakhapatnam.

R-4). Sheik Noorjahan, W/o Late Razack, Kancharapalem, Visakhapatnam

Please take notice that the petitioners filed the above I.A. 152/2015 against you and sent notices several times, but you did not receive the same, and as such the above said petition is posted to 4.12.2023 by the above said court.

You are hereby required to be present either in person or thorough your advocate and submit your contest if any on **4.12.2013 at 10.30. A.M.** before the above said Honorable court, failing which the matter will be determined in your absence.

J. BHEEMASENARAO,
ADVOCATE FOR PETITIONERS.
VIZIANAGARAM.
Cell No. 9441053628.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, VIZIANAGARAM H.M.O.P.52/2022

Between:
గొర్లె అప్పలరాజు .....పిటీషనరు
And:
గొర్లె నాగమణి ...రెస్పాండెంట్

R. గొర్లె నాగమణి W/o అప్పలరాజుR/o సింగన్నదొరపాలెం గ్రామం, కె.కోటపాడు మండలం, విశాఖపట్నం జిల్లా.

యిందలి పిటిషనరు పై కోర్టులో రెస్పాండెంట్‌ను కాపురమునకు రమ్మని హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం సెక్షన్ 9 పిటిషను దాఖలు చేసియున్నారు. అందులకు మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టువారి ఎదుట **తే 18-12-2023దీని ఉదయము గం॥ 10-30ని॥లకు** స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరు కావలసినదిగా లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానము చేయడము అగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

Ch.V.Srinivasa Rao
Advocate for petitioner
Vizianagaram
Ph: 9705503435

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IVth ADDITIONAL DISTRICT JUDGE, VIZIANAGARAM M.V.O.P.302/2023

Between:
మొయ్య అప్పారావు .....పిటీషనరు
And:
పెదిరెడ్ల సత్యనారాయణ వగైరా ...రెస్పాండెంట్స్

R2. లెంక ఆశ W/o శ్రీనివాసరావు, మోటారు సైకిల్ ఓనరు A.P.39ED8237, డోరు నెం.17-67, పశువుల ఆసుపత్రి దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం.

యిందలి పిటిషనరు పై కోర్టులో తనకు తగిలిన గాయములు గురించి కాంపన్‌సేషన్ కోరుతూ పై నెంబరు పిటిషన్ దాఖలు చేసియున్నారు. అందులకు మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టువారి ఎదుట **తే 01-12-2023దీని ఉదయము గం॥ 10-30ని॥లకు** స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరు కావలసినదిగా లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానము చేయడము అగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

Ch.V.Srinivasa Rao
Advocate for petitioner
Vizianagaram
Ph: 9705503435

అంతర జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన స్థానిక ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే 67వ అంతర జిల్లాల ఫుట్‌బాల్ పోటీలను మంగళవారం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని చెప్పారు. క్రీడలు ఐక్యతకు చిహ్నం అన్నారు. క్రీడా రంగ అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, జివిఎంసి 3, 4 వార్డుల కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, దౌలపల్లి కొండబాబు, ఎంపిపి దంతులూరి వెంకటశివసూర్యనారాయణరాజు, జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు కొప్పల ప్రభావతి, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, ఎంపిటిసి సభ్యులు చెల్లూరి నగేష్‌బాబు, వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను, నాయకులు పొట్నూరు చంద్రశేఖర్, కొప్పల రమేష్, ఎం.షణ్ముఖరావు, లక్ష్మణరావు, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.నాగేశ్వరరావు, ఫుట్ బాల్ క్లబ్ కార్యదర్శి అక్కరమాని చినబాబు తదితరులు పాల్గొన్నారు.

13 జిల్లాలకు చెందిన 40మంది వ్యాయామ ఉపాధ్యాయులు, 52 మంది కోచ్‌లు, మేనేజర్లు, 20 మంది రిఫరీలు పాల్గొన్నారు. ఆయా జిల్లాల నుంచి 14 ఏళ్ల లోపు బాలబాలికలు 468 మంది హాజరయ్యారు. బాలురు 13జట్లు, బాలికలు 13 జట్లు తలపడనున్నాయి.

ఫుట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

నేరాలు ఘోరాలు

దాడి కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం మర్రివలస గ్రామంలో దళిత యువకుడు వారా కన్నయ్య (నాయుడు)పై దాడి చేసిన కేసులో ప్రధాన నింతుడు తమిరెడ్డి వంశీకృష్ణను రోలుగుంట ఎస్ఐ సురేష్ మంగళవారం అరెస్టు చేసారని అనకాపల్లి డిఎస్‌పి సుబ్బరాజు తెలిపారు. కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 16న కన్నయ్యపై కత్తితో దాడి ఘటనలో వంశీకృష్ణకు తలపై గాయాలయ్యాయన్నారు. వీరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారనిన చికిత్స అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని చోడవరం కోర్టుకు తరలించామన్నారు..కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు ఉన్నారు.

స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్ రామారావు

స్కాలర్‌షిప్‌కు ఎంపిక

ప్రజాశక్తి- ఆనందపురం: ఆనందపురంలోని శ్రీ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు దీన్ దయాల్ స్పార్స్ యోజన లెవెల్ వన్ స్కాలర్‌షిప్ టెస్టుకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ దొంతల రామారావు తెలిపారు. తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కొట్యాడ దీపిక, కలగ వరుణ్‌అవినాష్, గండ్రెటి సురేందర్‌నాయుడు అక్టోబర్ 8వ తేదీన మధురవాడ చంద్రంపాలెం పాఠశాలలలో స్కాలర్‌షిప్ పరీక్ష రాశారని పేర్కొన్నారు. సుమారు 2000 మంది ఈ పరీక్షలు రాయిగా, జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని, వారిలో తమ పాఠశాల నుంచి ముగ్గురు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ప్రతి ఏడాది రూ.6 వేలు స్కాలర్‌షిప్ మంజూరు అవుతుందని తెలిపారు. ఈ మేరకు ఎంపికైనట్లు పత్రాలను పోస్టల్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను డైరెక్టర్‌తోపాటు ప్రిన్సిపల్ కృష్ణారావు, పోస్టుమాస్టర్ కృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు

పాఠశాలను సందర్శించిన డిఇఓ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎంఎఫ్‌సియుపి పాఠశాలను డిఇఓ ఎల్.చంద్రకళ మంగళవారం అకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల వర్క్, నోట్ పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. సిలబస్ పూర్తికాకపోవడంపైనా, విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్ బుక్స్ దిద్దకపోవడంపైనా సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

సమాచార బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం దేవస్థానానికి వచ్చే భక్తులకు ఆలయంలో జరిగే సేవలు, పూజా విధానాలు, దర్శనీయ ప్రదేశాలు, ఉప దేవాలయాలు, ఆర్జిత సేవలు, ప్రధాన ఉత్సవాలు, హుండీ తదితర సమాచారాన్ని తెలిపే బ్రోచర్‌ను మంగళవారం ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు గంగా హారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. అదే రోజు వరుణయాగాన్ని, డిసెంబర్ 12న పోలి పాడ్యమిని నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో కేంద్ర ప్రభుత్వం ప్రసాద పథకం కింద ఇచ్చిన పనులను టూరిజం ఆధ్వర్యాన ప్రారంభిస్తారని చెప్పారు. పంచగ్రామాల ప్రజల ఇళ్ల మరమ్మతుల కోసం బుధవారం నుంచి దరఖాస్తులు అందుబాటులో ఉంచుతామని, 15 రోజులు పాటు దరఖాస్తుల స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు భ్రమరాంబ, రమణమూర్తివర్మ, ఈఈ రాంబాబు, డిఇ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నరసాపురంలో గడపగడపకు...

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని తునివలస పంచాయతీ పరిధిలోని నరసాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేశారు. పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకం ఏదో రూపంలో అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకర పైడిరాజు, జడ్‌పిటిసి సభ్యులు గిరిబాబు, మండల వైసిపి అధ్యక్షులు కె.లక్ష్మణరావు, సూర్యారావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పరిధిలోని శ్రీ శ్రీనివాస సేవా సంఘం ఆధ్వర్యాన పేదలు, వృద్ధులకు 200 దుప్పట్లు పంపిణీచేశారు. పేదల ఇళ్ల వద్దకే వెళ్లి దుప్పట్లతో పాటు పండ్లు, రొట్టెలు అందించారు.

బిఆర్‌టిఎస్ బాధితులకు పొంగలి పంపిణీ

ప్రజాశక్తి-సింహాచలం: బిఆర్‌టిఎస్ బాధితులు ఇల్లు కోల్పోయి రోడ్డుపై పడటంతో వారి కడుపు నింపేందుకు తెలుగు యువత అధికార ప్రతినిధి శతివాడ శంకరరావు మంగళవారం వారికి పొంగలి పంపిణీచేశారు. మంగళవారం నాటి వర్షంతో బాధితులు తీవ్ర చలిలో అవస్థలు పడ్డారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు.

నేడు 'దక్షిణం'లో సామాజిక సాధికార యాత్ర

ప్రజాశక్తి -మధురవాడ : విశాఖ దక్షిణ నియోజకవర్గంలో బుధవారం సామాజిక సాధికార బస్సు యాత్ర చేపట్టనున్నట్లు ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. ఎండాడలోని వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ, బుధవారం మధ్యాహ్నం డైమండ్ పార్కు జంక్షన్ నుంచి యాత్ర ప్రారంభమై మనోరమ థియేటర్, రైతు బజార్, జగదాంబ, టౌన్ కొత్త రోడ్డు మీదుగా సాగే బస్సు యాత్రలో పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పాల్గొనాలని, అనంతరం సీహార్స్ జంక్షన్ వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యాలయ ఇన్‌ఛార్జి లేళ్ళ అప్పిరెడ్డి, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్య నాయుకులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి -తగరపువలస : ఆంధ్రా యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాల్లో చిట్టివలస బొగ్గు రోడ్డు వద్ద ఉన్న శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల చైర్మన్ బి.నరసింగరావు, ప్రిన్సిపల్ జె.సతీష్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కె.చిట్టిరెడ్డి, అధ్యాపకులు తెలిపారు. ఎంపిసిలో దుంప దీపిక, ఎస్.తేజస్విని 10 పాయింట్లకు 9.19 పాయింట్లు సాధించినట్లు పేర్కొన్నారు. 92 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. వీరందరినీ కళాశాలలో అభినందించారు.

200 మందికి ఉచిత దంత పరీక్షలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం సొంట్యాం పరిధిలో ఉన్న నడింపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన మంగళవారం మిందివానిపాలెం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా దంత పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, ఎన్ఎస్ఎస్ పిఒ హరిగోపాల్, స్థానిక సర్పంచ్ లంక లావణ్య, రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి -తగరపువలస : కౌన్సిలర్‌గా, జ్యూట్ కార్మిక సంఘం నేతగా ప్రజలు, కార్మికుల అభిమానం చూరగొన్న చిల్ల శంకరరెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. స్థానిక చిల్లపేటలో ఆయన వర్ధంతిని స్థానికులు, కుటుంబ సభ్యులు మంగళవారం నిర్వహించారు. జ్యూట్ కార్మికుల హక్కుల కోసం నిబద్ధతతో పోరాటం నడిపారని గుర్తుచేశారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కుటుంబ సభ్యులు నీలాపు శంకరరెడ్డి, జెవి.కైలాస్ రెడ్డి, చిల్ల ఆదిరెడ్డి, చిల్ల భాస్కరరెడ్డి, ఎన్.సురేష్‌రెడ్డి, దల్లి అప్పలరెడ్డి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE XIII ADDL DISTRICT JUDGE AT GAJUWAKA
E.P.27/2022. O.S.11/2016

Between:
M/s. M.R.N. Enterprises ... D.Hr
And:
1. M/s Apex Encon Projects Pvt Ltd.,
2. Sri Nekkanti Rama Rao ... J.Drs
To:
1) M/s. Apex Encon Projects Private Ltd., Rep.by its Chairman cum Managing Director Sri Nekkanti Rama Rao, Regd. Office situated at D.No.1-54-11, Plot No.HIG-51, Sector-1, M.V.P. Colony, Visakhapatnam.
2) Sri Nekkanti Rama Rao, S/o. late Sattiraju, Chairman cum Managing Director, M/s. Apex Encon Projects Private Ltd ., Rest-do-.

The D.Hr filed the above E.P against the J.Drs for recovery of possession of the E.P. Schedule Property and the matter is posted to 19-12-2023 for the appearance of J.Drs.-1 & 2.

Please take notice that the above E.P. is stands posted to **19-12-2023** to your appearance before the Hon'ble Court at **10.30 A.M. on 19-12-2023** in- person or through duly instructed Advocate in the above E.P, failing which the said E.P will be heard and determined ex-parte.

By order of the Hon'ble Court.
MEKA PATTABHI RAMA RAO,
L.MADHAVI,
B.SUDHAKAR,
Advocates for the D.Hr.
Gajuwaka, Visakhapatnam-26.
Mobile: 9246625602.
Gajuwaka,
Dt. 21-11-23

IN THE HON'BLE COURT OF THE III ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT: GAJUWAKA
C.C.1002/2021

Between:
M/s. Shriram City Union Finanace Ltd, Gajuwaka Branch, Rep by its Sr.Office Assistant Sri K. Jagadeeswara Rao ...Complainant
And:
Rambabu Nadigatla ... Accused

NOTICE

To,
The Accused :
Rambabu Nadigatla,
S/o. Raju Babu,Hindu, aged 34 years, R/at D.No.C-147(1), Gabbada Village, Narsipatnam Mandal, Visakhapatnam-531116

Please take notice that the above-named complainant filed the above C.C against you under Section 138 & 142 of NI Act., and the matter stands posted **01-12-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate **01-12-2023** at **10:30 A:M** in the above Hon'ble Court to answer all material questions, failing which the matter will heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K.S.N. MURTHY,
Advocate
Gajuwaka, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. DISTRICT CIVIL JUDGE AT: KAKINADA
O.S.3/2023

Between:
Ramisetti Rajesh ...Plaintiff
And:
Smt. Rednam Vijaya Lakshmi ...Defendant

SUMMONS

To,
The Defendant :
Smt. Rednam Vijaya Lakshmi,
W/o. Late R.Venkata Satya Naga Sai, R/at D.No.50-116-5/A, North Extention, Seethammadhara, P & T Colony Post, Visakhapatnam-530 013.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs on the strength of a promissory note and the suit stands posted to **29-11-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble III Addl. District Civil Judge Court at Kakinada, either in person or through duly instructed Advocate on **29-11-2023** at **10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
P. LAKSHMI NARAYANA,
Advocate,
R.K. Rao Peta, KAKINADA,
Cell: 9912919139.

IN THE HON'BLE COURT OF THE III ADDL. DISTRICT CIVIL JUDGE AT: KAKINADA
O.S.8/2023

Between:
Sathi Veera Venkata Rama Krishna Reddy ...Plaintiff
And:
Smt. Rednam Vijaya Lakshmi ...Defendant

SUMMONS

To,
The Defendant :
Smt. Rednam Vijaya Lakshmi,
W/o. Late R.Venkata Satya Naga Sai, R/at D.No.50-116-5/A, North Extention, Seethammadhara, P & T Colony Post, Visakhapatnam-530 013.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs on the strength of a promissory note and the suit stands posted to **29-11-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble III Addl. District Civil Judge Court at Kakinada, either in person or through duly instructed Advocate on **29-11-2023** at **10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
P. LAKSHMI NARAYANA,
Advocate,
R.K. Rao Peta, KAKINADA,
Cell: 9912919139.

బాణాల శ్రీనివాసరావు దంపతులను సన్మానిస్తున్న అభిమానులు

ఘనంగా బాణాల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి ఉత్తర నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కెకె.రాజు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని 8మందికి సుమారు రూ.13.80 లక్షల చెక్కులను అందజేసినట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిలోలేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, సాడి పద్మారెడ్డి, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో 47, 48 వార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లతో పార్టీ సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 48వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జ్ నీలి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్‌పై 'ఆడారి' ఆనందం

ప్రజాశక్తి-సీతమ్మధార : తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు బెయిలు వచ్చిన సందర్భంగా ఆ పార్టీ యువనేత ఆడారి కిషోర్‌కుమార్ తిరుమల శ్రీవారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. తిరుమల నుంచి విశాఖ వస్తూ రైలులోని వారందరికీ ప్రసాదం పంపిణీ చేశారు. బెయిల్ మంజూరు కావడంతో తన ఆనందాన్ని వినూత్నంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ రైల్వే స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబును కుట్రపూరితంగా వైసిపి ప్రభుత్వం జైలులో పెట్టించిందని ఆరోపించారు.

ప్రయివేటు పాఠశాలల గుర్తింపు పెంపుపై హర్షం

ప్రజాశక్తి -కరాస: ప్రయివేటు పాఠశాలల గుర్తింపును మూడేళ్ల నుంచి ఎనిమిదేళ్లకు పెంచుతూ ప్రభుత్వం జిఒ విడుదలచేయడంపై విప్సా (విశాఖ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) జిల్లా కో-ఆర్డినేటర్ పరశురాం హర్షం వ్యక్తంచేశారు. ఎన్ఎడి సమీపంలోని రామకృష్ణ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో విడుదల చేసిన జిఒ 38, మూడేళ్లకు ముందు ఇచ్చిన వారికి కూడా 8 ఏళ్లకు రెన్యువల్ ఆఫ్ రికగ్నిషన్ కొనసాగించడం, రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న అన్ని పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరానికి ఆఫ్‌లైన్ విధానం కొనసాగింపుతో జిఒ 90 విడుదలచేయడం రాష్ట్రంలోని వేల పాఠశాలలకు వేలు చేకూరుతుందన్నారు. ప్రయివేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతో కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.కల్యాలతారెడ్డి, రామకృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్, ఎ.కృష్ణారెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, శేషగిరిరావు, కార్యవర్గ సభ్యులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నత్త నడకన కణితి రోడ్డు విస్తరణ

26వ తేదీలోపు పూర్తి చేయాలన్న కమిషనర్ ఆదేశాలు నెరవేరేనా?

ప్రజాశక్తి -గాజువాక : కణితి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తికాలేదు. జివిఎంసి కమిషనర్ ఇటీవల పర్యటనకు వచ్చిన సందర్భంలో ఈ నెల 26వ తేదీలోపు కణితి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని జోనల్ కమిషనర్‌ను, టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పనులు పూర్తయ్యేలా కనిపించడం లేదు. గడువు సమీపిస్తున్నా ఇంకా నత్తనడకనే పనులు సాగుతున్నాయి. గాజువాక ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో కణితి రోడ్డును విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. కానీ విస్తరణ పనులు వాయిదా పడుతూనే వస్తున్నాయి. వాస్తవానికి మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగులు రోడ్డుకు విస్తరణ చేయాల్సి ఉంది. చింతలపూడి వెంకట్రామయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 80 అడుగులకు కుదించి నిర్ణయించారు. దానికి కూడా వ్యాపారస్తులు సహకరించకపోవడంతో విస్తరణ పనులు జరగలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే నాగిరెడ్డి 60 అడుగుల విస్తరణ పనులకు, కాలువలకు కోసమని ఎడమ కుడి వైపు మూడేసి అడుగులు చొప్పున మొత్తం 66 అడుగులు మేర విస్తరణకు పనులు చేపట్టారు. మొత్తం 185 షాపులకు గాను 180 షాపుల వరకు రోడ్డుపై ఉన్న వాటిని తొలగించారు. మిగిలిన ఐదు షాపులను ఇంకా తొలగించే కార్యక్రమంలో ఉన్నారు. రోడ్డు తవ్వడం, షాపులు తొలగించడం వల్ల మురుగునీరు రోడ్డపైనే నిల్వ చేరుతోంది. రోడ్డు తవ్వేసి ఉండడంవల్ల వాహనదారులు ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. షాపులు తొలగించడం వల్ల, షాపుల ముందు కాలువల కోసం గోతులు తవ్వి వదిలేయడం వల్ల ప్రజలు దుకాణాలకు వెళ్లడం లేదు. రోజు వారి వ్యాపారం జరగడంలేదు. సొంత దుకాణ యజమానులకు ఇబ్బందులు లేనప్పటికీ, అడ్వాన్సు ఇచ్చి అద్దెకు తీసుకున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారం ఉన్నా లేకపోయినా అద్దెలు కట్టక తప్పదు కాబట్టి వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో ఏ చిన్న షాప్ అయినా నెలకు కనీసం రూ.20 వేలు చెల్లించాల్సిందే.

షాపులముందు డ్రైనేజీలకు తవ్వి విడిచిపెట్టిన దృశ్యం

విస్తరణ పనుల్లో రాజకీయ జోక్యం

కణితి రోడ్డు విస్తరణకు సంబంధించి రాజకీయ జోక్యం ఎక్కువగా కనిపిస్తోంది. రెండు, మూడు అడుగులు చొప్పున తొలగించకుండా మినహాయింపు వచ్చేలా చూస్తానని కొంతమంది వ్యాపారస్తులకు స్థానిక వార్డు కార్పొరేటర్ హామీ ఇవ్వడం వల్ల ఆలస్యమవుతోందని ప్రచారం జరుగుతోంది. రోడ్డు మీద ఉన్న ఓ షాపు డోర్లు తొలగించాలని కార్పొరేటర్ టౌన్ ప్లానింగ్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. ఎమ్మెల్యే చెప్పారు కాబట్టి ఆ షాప్ తలుపులు తొలగించలేమని అధికారి చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో వీరిద్దరి మధ్య వివాదం తలెత్తింది. చివరకు ఆ షాపు షట్టర్లను తొలగించారు. ఇటువంటి రాజకీయ జోక్యంతో పనులు ఆలస్యమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ రహదారి పనులు నత్తనడకన సాగడంపై జోనల్ కమిషనర్ సింహచలాన్ని వివరణ కోరగా, విద్యుత్ స్తంభాల మార్పు, వ్యాపారుల అడ్డతగుతుండటంతో కొంత మేరకు పనులు నెమ్మదించాయని, వీలైనంత తొందరగా పనులు పూర్తిచేస్తామని జోనల్ కమిషనర్ చెప్పారు.

23న సదస్సును విజయవంతంచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు తవుడన్న

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేపట్టిన రిలే దీక్షలు ఈ నెల 23వ తేదీకి 1016 రోజులకు చేరుతున్న సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని తలపెట్టినట్లు స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ అధ్యక్షుడు బొండా తవుడన్న, ఒబిసి అసోసియేషన్ అధ్యక్షుడు బి.అప్పారావు తెలిపారు. ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ ఆధ్వర్యాన 'ప్రభుత్వ రంగం-రిజర్వేషన్లు' అంశంపై ఈ నెల 23వ తేదీన సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గళం వినిపించాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. రిజర్వేషన్ల పరిధిలో పనిచేసే ఉద్యోగులందరినీ ఏకంచేసి ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లటానికి తమ వంతు కృషిచేస్తామన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోమ్ మంత్రి తానేటి వనిత, బిసి నాయకులు గొల్ల బాబూరావు, ఆళ్ల వెంకటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ఈ ప్రయత్నం కొత్త ప్రయోగంగా భావిస్తున్నామని చెప్పారు. ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బయ్య మల్లయ్య మాట్లాడుతూ, పబ్లిక్ సెక్టార్ రంగాన్ని ప్రభుత్వమే నడపాలనే ప్రధాన డిమాండ్‌తో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఒబిసి నాయకులు ఉండవల్లి శ్రీనివాస్, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ సభ్యులు ఎస్.సత్యనారాయణ, పుల్లారావు, విడి.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'వైసిపి ఓటమే లక్ష్యంగా పనిచేయాలి'

ప్రజాశక్తి -గాజువాక : రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాత గాజువాక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తు గ్యారెంటీ- బాబు షూరిటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఓట్లు తొలగించాలని వైసిపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక టిడిపి ఇన్‌ఛార్జి ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీనివాసరావు, పులి వెంకటరమణారెడ్డి, కోటా నరేష్, పూడి విజయభాస్కర్, పామేటి బాబ్జి, వాసుపల్లి ధనరాజు, నల్లూరి సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాల్లో పాల్గొనాలి

ప్రజాశక్తి -ములగాడ : జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు రాజకీయాల్లో చురుకైన పాత్ర వహించకపోతే ప్రజాస్వామ్యం విజయవంతం కాదని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యాన 'రాజకీయాలు-మహిళలు' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పితృస్వామిక వ్యవస్థ, నిరక్షరాస్యత, ఆర్థిక స్వాతంత్రం లేక, ఆరోగ్య సమస్యలు, సమాజంలో తగిన భద్రత లేకపోవడం వల్ల రాజకీయాల్లో మహిళల పాత్ర నామమాత్రంగా ఉందన్నారు. మహిళలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడడం సమర్థనీయం కాదని చెప్పారు. మహిళలను విరివిగా పార్టీలలో చేర్చుకొని, నాయకత్వ శిక్షణ ఇవ్వాలని కోరారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న సందర్భంగా రాబోయే కాలంలో చట్టసభలలో వారి సంఖ్య గణనీయంగా పెరగనుందని చెప్పారు. ఈ తరుణంలో మహిళలకు రాజకీయ శిక్షణా తరగతులను స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు నిర్వహించాలని కోరారు. గ్రంథాలయాధికారి జె.శిరీష అధ్యక్షతన జరిగిన సదస్సులో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వై.అనసూయాదేవి, తెలుగు అధ్యాపకులు వి.లక్ష్మీదేవి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు త్రివేణి ప్రసంగించారు.

మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా మరోసారి కాయల

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా కాయల వెంకటరెడ్డి రెండవసారి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం మంగళవారం ఈ ఉత్తర్వులను విడుదల చేసింది. ముందుగా 2021 ఆగస్టు 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మారిటైం బోర్డు చైర్మన్‌గా కాయల వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. పదవీ కాలం పూర్తికావడంతో మళ్లీ ఆయన్నే నియమిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఈ సందర్భంగా కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ, అతి తక్కువ కాలంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మారిటైం రంగం గణనీయమైన పురోగతిని సాధించిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు. మచిలీపట్నం, రామాయపట్నం, భావనపాడు, మూలపేటలలో నాలుగు పోర్టుల నిర్మాణాలను ప్రారంభించినట్లు చెప్పారు.

పోర్టుల నిర్మాణంతోపాటు మత్స్యకారుల కోసం గుడగట్లపాలెం, పూడిమడక, ఉప్పాడ, బియ్యపుతిప్ప, మచిలీపట్నం, నిజాంపట్నం, ఓడరేవు, కొత్తపట్నం, జువ్వలదిన్నెలలో 9 ఫిషింగ్ హార్బర్లు కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో మళ్లీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జగన్మోహన్‌రెడ్డిని కలిసిన కాయల వెంకటరెడ్డి

కార్మిక, కర్షక మహాధర్నాకు తరలిరావాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో చేతలపెట్టిన కార్మిక కర్షక మహాధర్నాకు తరలిరావాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు అధ్యక్షతన అచ్యుతాపురంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశకర విధానాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్యుల మనుగడకు ముప్పు తెస్తుందని విమర్శించారు. గతంలో కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలపై పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో మోడీ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని, మళ్లీ దొడ్డిదారిన వాటి అమలుకు పూనుకుంటుందని తెలిపారు. విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు వెనక్కి తీసుకుంటామని చెప్పి, నేడు అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాల్సింది పోయి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు కేంద్రానికి మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పోలినాయుడు, జయ, వరలక్ష్మి, మంగమ్మ, పరదేశి నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి : స్థానిక సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఠా కార్మికుల సమావేశం మార్కెట్ యార్డులో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రజలు నిజ వేతనాలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్సెల్ ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బోడి రాజు, కళ్యాణం రాము, సిఐటియు ఆఫీస్ బేరర్ పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ సినిమా హాల్ జంక్షన్లో మహాధర్నా కరపత్రాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యాన మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ధరలను నియంత్రించాలని, ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె నాయుడు, బి.శ్రీను, ఆర్ఎస్ నాయుడు, బి సింహాచలం, ఎస్ గురునాథరావు, జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : విజయవాడలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే కార్మిక, కర్షక మహాధర్నాకు విశాఖ జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ విజ్ఞప్తి చేశారు. జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తోందన్నారు. అటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపడమే మార్గమన్నారు. కొత్తగా కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఈ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు పెరగాలన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తుతోందని విమర్శించారు. విద్యుత్, సహకార రంగాలను ప్రైవేటీకరిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, కార్యదర్శి బి.జగన్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు విశాఖ జిల్లా నాయకులు

పంచదార్ల కన్నారావును సత్కరిస్తున్న దిలీప్‌కుమార్ తదితరులు

బీసీ సంఘం రాష్ట్ర అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా పంచదార్ల

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు చేతుల మీదగా బీసీ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ మెంబర్గా పంచదార్ల కన్నారావు నియమితులయ్యారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో పనిచేయుటకు అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఛైర్మన్ దంతులూరు దిలీప్ కుమార్ సాలువాతో మంగళవారం ఆయన స్వగృహంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు, వైసిపి నాయకులు విల్లూరి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు పస్నీరు వెంకటలక్ష్మి, వార్డు మెంబర్లు జెర్రిపోతుల లక్ష్మి, తర్ర సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపిలకు వైద్య విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-చోడవరం : ఉత్తరాంధ్రాలోని సామాజిక గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపి)కు స్థానిక కెవిఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఓమ్ని ఆర్కే హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో డాక్టర్ జెఎన్.శ్రీనివాసులు, కుమార్, డాక్టర్ ఎన్.ఆశిష్ కుమార్, డాక్టర్ జెవి.సృజన్, డాక్టర్ ఎంఎఎన్ రాజశేఖర్, డాక్టర్ పి.రాజ్ కుమార్, డాక్టర్ కె బ్రహ్మజీ నాయుడు మాట్లాడారు. ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించేందుకు వైద్య విజ్ఞాన సదస్సు దోహదపడుతుందని చెప్పారు. డాక్టర్ ఆశిష్ మాట్లాడుతూ కీళ్లలో నొప్పులు వస్తే వెంటనే ఆపరేషన్‌కు వెళ్లవద్దని, ఆపరేషన్ లేకుండా మంచి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కిడ్నీ బ్లాడర్‌లో రాళ్లు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఒక వ్యక్తి ప్రమాద పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రాణాలను రక్షించే పద్ధతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్ఎంపీ ఫెడరేషన్ సలహాదారులు. డాక్టర్ ఎన్ఎల్ రావు, ఉత్తరాంధ్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి, కార్యదర్శి ఎన్ సుగునేశ్వరి, విశాఖ జిల్లా కోశాధికారి ఎం కృష్ణ, అను, చోడవరం డివిజన్ నుండి అమిత్ కుమార్, భవాని ప్రసాద్, ఆదినారాయణ, ఐకే రావు తదితరులు పాల్గొన్నారు.

దళిత శంఖారావాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి- అనకాపల్లి : నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, వైసిపి ప్రభుత్వం దళిత వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా జరిగే దళిత శంఖారావాన్ని విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశాఖలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో బిల్ట్ ఏపీ పేరుతో దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను, జిరాయితీ భూములను వైసిపి నాయకులు బలవంతంగా లాక్కొని భూములకు తక్కువ ధరకు చెల్లించి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మి దోచుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలక మల్లి బాబు, తోట విజయ్, పరవాడ సురేష్, మైలపల్లి పోతురాజు, సిమ్మిటి రామకృష్ణ, కాయల ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న అభివృద్ధి

మండల సమావేశంలో సభ్యుల ధ్వజం

ప్రజాశక్తి - యలమంచిలి

అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో అభివృద్ధి కుంటుపడుతుందని పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు ఆరోపించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపిపి బోదెపు గోవిందరావు మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న అధికార్లు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవిధంగా వ్యవహరిస్తున్నారని, వారిపట్ల కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వైస్ ఎంపిపి రాజాన శేష మాట్లాడుతూ జలవనరులు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లేక రైతులు నష్టపోతున్నారని ఆరోపిస్తూ ఆ శాఖ ఏఈ శివరామప్రసాద్‌ను నిలదీశారు. మెరైన్ ప్రోసెసింగ్ యూనిట్ కోసం తాళ్లమ్మ చెరుకు కాలువ పారకుండా చేయడంతో కింద 274 ఎకరాలకు సాగునీరు అందక ఈ ఏడాది ఖరీఫ్ పంట నాశనమైందన్నారు. మండలంలోని పలు స్త్రీ నిధి సంఘాల్లో నిధులు గల్లంతవుతున్నా వెలుగు అధికార్లు అవినీతి పరులకు కొమ్ముకాస్తున్నారని పులపర్తి కో ఆప్షన్ సభ్యులు సిద్దా నూకేశ్వరరావు విమర్శించారు. 23 వాయిదాలు కట్టాల్సి ఉండగా, 24 వాయిదాలు కట్టించడం దారుణమని జెడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. గంజాయి యథేచ్ఛగా వినియోగం అవుతుంటే ఏమి చ చేస్తున్నారని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐని ఎంపిపి సూటిగా ప్రశ్నించారు. సమావేశం ఆ సాంతం అధికార్ల నిర్లక్ష్య ధోరణిని సర్పంచులు, ఎంపిటీసీలు, జడ్పీటీసీలు ఎండగట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అప్పలనాయుడు, సూపరింటెండెంట్ ప్రసాద్, వైస్ ఎంపిపి శిలపరశెట్టి ఉమ, సర్పంచులు, అధికార్లు, పాల్గొన్నారు.

తాళ్లమ్మచెరువు కాలువ గురించి జలవనరుల ఏఈ, తహశీల్దార్లను నిలదీస్తున్న వైస్ ఎంపిపి శేషు

వికలాంగులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దృష్టిలోపం, వినికిడి లోపం గల వికలాంగ విద్యార్థులకు, ప్రత్యేక ఉపాధ్యాయులకు డిజిటల్ ట్యాబ్లను అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం వెంకట లక్ష్మమ్మ, అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.రవిబాబు, డిప్యూటీ డిఈఓ పి.అప్పారావు, సహిత విద్య సమన్వయకర్త శకుంతల చేతుల మీదుగా మంగళవారం డిఇఒ కార్యాలయంలో అందజేశారు. ఈ డిఇఒ వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ వికలాంగుల డిజిటల్ విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. రూ.50 లక్షలు విలువచేసే 165 సామ్ సంగ్, లెనోవా ట్యాబులను పంపిణీ చేసినట్లు చెప్పారు.

డైట్‌లో ప్రపంచ టెలివిజన్ డే

ప్రజాశక్తి-అనకాపల్లి : డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రపంచ టెలివిజన్ దినోత్సవం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్, మాట్లాడుతూ టెలివిజన్ మన జీవితాల మీద చాలా ప్రభావం చూపుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ కె.పార్వతి, విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణ ప్రియ, ప్రోజెక్ట్ ఇంజినీర్ బి.శేషగిరిరావు పాల్గొన్నారు.

బల్లాకు సత్కారం

ప్రజాశక్తి- అనకాపల్లి : శాఖవీధి ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సమన్వయకర్తగా వ్యవహించి విజయవంతం చేసిన సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణాన్ని మంగళవారం ఎస్ఐ పి.రాములమ్మ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు, సాహితీ కవి మిత్రులు ఇమ్మిడి శెట్టి చక్రపాణి, గొంతిన రంగబాబు, జిఎస్‌కె.సాయిబాబా, బూడిద నాగేశ్వర రావు, వి.రామారావు, పి.అనంతరావు, హెచ్ఎంలు ఎస్.కె.హసీనా బేగం, బి.మాధవి, జి.ఉదయ్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం అధోగతి పాలైందని టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో కాండ్రేగుల సత్యనారాయణ, సాలాపు నాయుడుతో కలిసి మాట్లాడారు. జగన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తే ఫ్యాక్షనిస్టులు, రౌడీలు, గుండాలు, రాక్షస ప్రవృత్తి కలిగిన వారు చట్టాలను లెక్కచేయకుండా ఊళ్ళపై పడి దోచుకుంటారని మండిపడ్డారు. కరెంటు వినియోగదారులపై 70 వేల కోట్లు వసూలు కోసం 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలకు నడ్డి విరిచారని పేర్కొన్నారు.

ఇంటర్ వర్సిటీ పోటీలకు డైట్ విద్యార్థులు

ప్రజాశక్తి- అనకాపల్లి : ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీల వాలీబాల్ పోటీలకు డైట్ కళాశాలకు చెందిన సిఎస్ఈ విద్యార్థి ఎ.ఝాన్సీ రాణి, సివిల్ బ్రాంచి విద్యార్థి కే.సింధు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బిసిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 16, 17 తేదీల్లో జరిగిన జెఎన్‌టియు జివిలో వీరు ప్రతిభ కనబర్చారు. ఈ ఏడాది డిసెంబర్ 8 నుండి12వ తేదీ వరకు తిరుపతి జిల్లా పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. వైకుంఠరావు, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే పార్వతి, డీన్ అకాడెమిక్స్ కోర్డినేటర్ కష్ణ నాగ్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సీనియర్ సిటిజన్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక జార్జి క్లబ్ ఆవరణలో మంగళవారం ఏపీ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ పాలకవర్గ సమావేశం జరిగింది. జనరల్ సెక్రటరీ రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సీనియర్ సిటిజన్ సభ్యులను పెంచాలని కోరారు. కోశాధికారి మదన్మోహన్ నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కె.వి గోలీపతి, ఉపాధ్యక్షులు ముని గోపాలకృష్ణ, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బోరుబావి నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలోని ఆర్ భీమవరంలో విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మంజూరు చేసిన మంచినీటి బోరు నిర్మాణ పనులను మంగళవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతుల సంక్షేమం కోసం విశాఖ డెయిరీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బల్లిన అమ్మ నాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొనసాగిన మున్సిపల్ కార్మికుల నిరసనలు

విశాఖలో వంటావార్పు - అనకాపల్లిలో ధర్నా

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారమూ కొనసాగాయి. దీనిలో భాగంగా విశాఖలో వంటావార్పు, అనకాపల్లిలో ధర్నా చేపట్టారు.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, అధ్యక్షులు టి.నూకరాజు మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం ప్రకటిస్తుందని, తమను రెగ్యులరైజ్ చేస్తుందని ఎదురుచూసిన కార్మికుల ఆశలను ప్రభుత్వం అడియాసలు చేసిందన్నారు. ఈ దీపావళికి ఎటువంటి తీపి కబురూ అందించలేదన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు. గత టిడిపి ప్రభుత్వంలాగే వైసిపి ప్రభుత్వం కూడా అవుట్ సోర్సింగ్ కార్మికులకు శఠగోపం పెట్టడం దుర్మార్గమన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వంటావార్పు కార్యక్రమంలో జివిఎంసిలోని అన్ని విభాగాల కార్మికులు, యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు, జెఆర్.నాయుడు, ఒమ్మి అప్పారావు, ఎంవి.ప్రసాద్, ఎం.ఈశ్వరరావు, రత్నం, అనిల్, నక్క నాగరాజు, రాజశేఖర్, అప్పలరాజు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న జివిఎంసి పారిశుధ్య కార్మికులు, క్లాప్ డ్రైవర్లు

అనకాపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద మంగళవారం జీవీఎంసీ మున్సిపల్ వర్కర్లు, పారిశుధ్య కార్మికులు, క్లాప్ డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు మాట్లాడుతూ సమస్యలకు కారణమైన ఆప్కాస్‌ను వెంటనే రద్దు చేసి కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పర్మినెంటు ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమును కొనసాగించాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 జీతం చెల్లించాలని, డ్రైవర్లు, మలేరియా కార్మికులకు హెల్త్ అలవెన్స్, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు, యూనియన్ అనకాపల్లి జోనల్ గౌరవాధ్యక్షులు గంటా శ్రీరామ్, నాయకులు బొమ్మల రాము, ఎస్ నూకరాజు, అమ్మాజీ, శ్రీనివాసరావు, జలగడుగుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆనకట్టు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చయ్యపేట మండలం మంగళాపురంలో ఆనకట్టు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనకట్టు అభివద్ధికి రూ.40 లక్షలు మంజూరు చేశామన్నారు. ఈ ఆనకట్టు వల్ల సుమారు 6 గ్రామాల పంట పొలాలకు నీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బి.వి.సత్యవతి, సర్పంచ్ యల్లపు విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, జెడ్‌పిటిసి దొండా రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు డిప్లమో శిక్షణ

ప్రజాశక్తి అచ్యుతాపురం : ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న కార్మికులకు ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ సివిల్ ఇంజనీరింగ్‌లో శిక్షణ ఇవ్వడానికి 30 సీట్లు చొప్పున ఉన్నాయని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందడానికి ఆసక్తి చూపుతున్న వారు 10వ తరగతి చదివి ఉండాలన్నారు. శిక్షణ కాలం మూడు సంవత్సరాలు, ఐటిఐ లేదా ఇంటర్‌తో ఉద్యోగాలు చేస్తున్న వారికి శిక్షణ కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. అఖిలభారత సాంకేతిక విద్యా మండలి అనుమతులతో అందుబాటులో ఉన్న ఈ కోర్సుకు శిక్షణ పొందే వారు వారానికి శని ఆదివారాలలో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు 9182355469 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

ఘనంగా షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ పంచాయితీ శివారు గరుగుబిల్లి గ్రామంలోని షిరిడి సాయిబాబా ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి బాబా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావు, కోపరేటివ్ మాజీ చైర్మన్ రాజి మోది నాయుడు, చల్లపల్లి శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులకు పిఆర్ కోడ్‌లు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులకు పిఆర్ కోడ్లను కేటాయిస్తూ భద్రపరుస్తున్నారు. మండల కార్యాలయంలోని రెవెన్యూ రికార్డులు, పూర్వ అడంగల్, పొడవు అడంగల్, పొట్టి అడంగల్, 4ఎ, 4సి, డి.పారం పట్టాలు రికార్డులు, డిఆర్ ఫైల్స్, జనన మరణ తదితర రికార్డులకు జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు ప్రతి రికార్డును కోడ్‌తో భద్రపరుస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ అరుణ్ చంద్ర తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెనిద్ర

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెనిద్ర కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ధర్మ శ్రీ అన్నారు. మండలంలోని దిబ్బిడిలో సోమవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. మంగళవారం వడ్డాది పంచాయతీ కార్యాలయం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. అనంతరం స్థానిక సర్పంచ్ కోరుకొండ లీలావతి రమణ ఇంటి వద్ద పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొండ రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు జోగా కొండబాబు, వైస్ ఎంపీపీ దొండ లలిత నారాయణమూర్తి, డిసిసిబి మాజీ డైరెక్టర్ కోవెల జనార్దన్ రావు, గుమ్మడి ప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసిన అంకిరెడ్డి నారాయణరావు జ్ఞాపకార్థం ఆయన భార్య, కుమార్తెలు ఆ పాఠశాలకు రూ.6వేలు విలువ చేసే క్రీడా సామాగ్రిని సమకూర్చారు. వీటిని ఆ స్కూలు ప్రధానోపాధ్యాయుడు ఎస్.రవికి, వ్యాయామ ఉపాధ్యాయుడు ధర్మిరెడ్డి రాజుకు మంగళవారం అందజేశారు. నారాయణరావు మాస్టారు హరిపాలెం హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసి, ఉద్యోగ విరమణ తరువాత మృతి చెందారు. అతని జ్ఞాపకార్థం భార్య వీరమణి, కుమార్తె జ్యోతి వాలీబాల్, త్రోబాల్, క్యారమ్స్ బోర్డు, నెట్ తదితర సామాగ్రిని అందజేశారు. అనంతరం వీరమణిని సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కెఆర్ఆర్ కుమార్, గాంధీ, బాషా, పట్నాయక్, అమ్మాజీ, కె కుమార్, నూర్ నిషా, రమణి, హైమావతి, మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ మేనేజర్ శ్రీలక్ష్మి, ఎతి జ్యోతి శ్యామల పాల్గొన్నారు.

విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణ

-విద్యార్థుల మెదళ్లలో విషబీజాలు నాటుతున్న కేంద్రం
-పిడిఎస్ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్

మాట్లాడుతున్న పిడిఎస్ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్

ప్రజాశక్తి- అనకాపల్లి

విద్యా కార్పొరేటీకరణ, కాషాయీకరణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం - 2020 తీసుకొచ్చిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ఒ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ విమర్శించారు. దీంతో ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌లో హిందూత్వ భావజాలాన్ని చొప్పిస్తూ, చరిత్ర వక్రీకరించి, విద్యార్థుల మెదళ్ళలో విషబీజాలు నాటుతున్నారని మండిపడ్డారు. స్థానిక న్యూ కాలనీ రోటరీ కళ్యాణ మండపంలో మంగళవారం పిడిఎస్ఒ అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలు - ఉపాధి అవకాశాలు అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మరోవైపు రాష్ట్రాన్ని విద్యారంగ ప్రయోగశాలగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మార్చి అటు ఉపాధ్యాయులను, ఇటు విద్యార్థులను గందరగోళంలో పడేస్తుందని విమర్శించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతుందని, కేంద్రంలో 60లక్షల పోస్టులు, రాష్ట్రంలో రెండున్నర లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయడం లేదన్నారు. పైగా విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని అమ్మివేస్తూ మరింత నిరుద్యోగాన్ని పెంచే చర్యలు చేస్తుందని ఆరోపించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా కన్వీనర్‌గా ఎస్.రుద్ర, కో కన్వీనర్లుగా ఎ.మౌనిక, యు.జానకిరామ్, మొత్తం 15 మందితో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఒ జిల్లా కమిటీ సభ్యులు జానకిరామ్, రాజేష్, మిత్ర, జాస్మిన్, పద్దు, కిషోర్, పి.శ్రీహరి, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు చెప్పారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మోసయ్యపేట గ్రామంలో మార్కెట్ యార్డ్‌లో 12 ఫిష్ ఆంధ్ర మినీ షాపులను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 8 తీర ప్రాంతాల్లో జెట్టీల నిర్మాణానికి వేలాది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, ఇప్పటికే కొన్ని జెట్టీలు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. పూడిమడకలో జెట్టి నిర్మాణానికి 395 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంచదారల పైడిరాజు, ఎంపిటిసి సభ్యుడు లాలం శ్రీను, పి వాసురాజు, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఒడిసెల శ్రీనివాసరావు, జెడ్పిటిసి సభ్యుడు లాలం రాంబాబు, వైసిపి నేతలు దేశంశెట్టి శంకర్రావు, కోన బుజ్జి, కె.వెంకునాయుడు, జి.వెంకట్ పాల్గొన్నారు.

30న వికలాంగ విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు

ప్రజాశక్తి -అనకాపల్లి : ఏపీ సమగ్ర శిక్ష -పాఠశాల విద్యాశాఖ, అనకాపల్లి రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ సెంటినియల్ సమన్వయంతో ఈనెల 30న చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వికలాంగ బాలబాలికలకు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని డీఈవో ఎం వెంకట లక్ష్మమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్, సీనియర్ స్థాయిలలో మేధో పరమైన వైకల్యం, వినికిడి లోపం, దృష్టిలోపం, శారీరక వైకల్యం కలిగిన వారికి రన్నింగ్, షార్ట్ పుట్, సాఫ్ట్ బాల్, స్లో వాకింగ్, డిస్క్ త్రో, లాంగ్ జంప్, జావలిన్‌తో, అసిస్టెడ్ వాక్ వంటి క్రీడలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న 6 నుండి 18 సంవత్సరాల లోపు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వికలాంగ బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు.

అన్న సమారాధనకు పైలా విరాళం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని ఎ.కోడూరు పంచాయతీ పరిధి పొడుగుపాలెం గ్రామం గుమ్మాలమ్మ అమ్మవారి గుడి దగ్గర సూరెడ్డి కల్లాల్లో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో టిడిపి మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్న సమారాధనకు రూ.5వేలు విరాళం అందజేశారు. గతంలో అమ్మవారి గుడి నిర్మాణానికి రూ.30వేలు విరాళం పైలా ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్కల ముత్యాలనాయుడు, సూరెడ్డి కుల్లయ్య, సూరెడ్డి దేముడు నాయుడు, సూరెడ్డి శ్యామ్, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడినాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నది ఒడ్డున ఎద్దుల మృతదేహాల వద్ద రోదిస్తున్న బాధితులు

నదిలో మునిగి రెండు ఎద్దులు మృతి

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని లక్కవరం గ్రామంలో నదిలో మునిగిపోయి రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. లక్కవరం గ్రామానికి చెందిన అద్దెపల్లి వెంకటరమణ తన రెండు ఎద్దుల టైరు బండితో నదిలోకి వెళ్లాడు. నదిలో పెద్ద గొయ్యలు ఉండడంతో ఎద్దులు మునిగిపోయి మృత్యువాత పడ్డాయి. ఎద్దుల విలువ సుమారు రూ.1,50,000 వరకు ఉంటుందని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. గతంలోనూ ఇదే గొయ్యి వద్ద అదే కుటుంబానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు.

వైసిపితోనే సంక్షేమ పథకాల కొనసాగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికైతేనే సంక్షేమ పథకాల కొనసాగింపు జరుగుతుందని ఏపి ఇన్ఫ్రాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపి గొర్లి సూరిబాబు అన్నారు. మండలంలోని మార్టూరులో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు, ఎంపిటిసి మిద్దె రాజా చంద్రరావు, వైసిపి నేతలు కరణం నాగేశ్వరరావు, ఒమ్మి మధుబాబు, వైస్ ఎంపీపీ విల్లూరు కుమారి చంద్రశేఖర్, దంతులూరి కళ్యాణ్ చక్రవర్తి, ఎంపిడిఓ నరసింహారావు, ఈఓపిఆర్డీ ధర్మారావు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని కొత్తపల్లి సచివాలయంలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపిపి కలగా లక్ష్మీ గున్నయ్యనాయుడు, జడ్పిటిసి శ్రీధర్ రాజు మాట్లాడుతూ అర్హత గల లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మలసాల కిషోర్, వైస్ ఎంపీపీ నమ్మి మీనాగణేష్, కొత్తపల్లి సర్పంచ్ కన్నం శ్యామ్ సన్, బుచ్చయ్యపేట సర్పంచ్ కోన నాయుడు, ఎంపిడిఓ రవి కుమార్, వైసిపి నాయకులు అద్దేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు యలమంచిలిలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-అనకాపల్లి : యలమంచిలి మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ఈ నెల 22న బుధవారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కి తెలియపరచుకోవలసినదిగా కోరారు.

విఆర్ఎల జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా లోవరాజు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర కమిటీ జెఎసి ఉపాధ్యక్షునిగా మండలానికి చెందిన కె.లోవరాజు ఎంపికయ్యాడు, సోమవారం ఎపి రెవెన్యూ జెఎసి చైర్మన్ వి ఎస్ దివాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జి.ధైర్యం, ప్రధాన కార్యదర్శి సత్యరాజు అధ్యక్షతన తాడేపల్లి పూజిత కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ మేరకు నూతన కమిటీ ఎన్నిక జరిగిందని లోవరాజు తెలిపారు. ఈ సందర్భంగా పలు జిల్లాల నుండి వచ్చిన విఆర్ఎల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. లోవరాజుకు రాష్ట్రయూనియన్‌లో పదవి దక్కడంపై స్థానిక విఆర్ఎలు అభినందనలు తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని జోగుంపేట జెడ్‌పి ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై పాకలపాడు హైస్కూల్‌కు వెళుతున్న క్రాఫ్ట్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌నాయుడును మంగళవారం హెచ్ఎం సరోజిని ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో 11 ఏళ్ళ పాటు సేవలందించిన చంద్రశేఖరనాయుడు పాఠశాల తరుపున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, బి.అప్పారావు, శ్రీనివాసరావు, యు.భ్రమరాంబికాదేవి, బాబూరావు, రవీంద్ర, ఆర్.శ్రీనివాసరావు, భ్రమరాంబిక, బానుచందర్, సత్యనారాయణ, కె.శంకరరావు, బి.లోవరాజు, చిరంజీవి, చైతన్య, రవి, రమేష్, సిబ్బంది,పాల్గొన్నారు.

26న రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : ఈనెల 26న ఆదివారం గుడివాడలో ప్రారంభమై, మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ అవగాహన ర్యాలీలో పాల్గొనాలని మంగళవారం కొరుప్రోలు గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావును ఆహ్వానించినట్లు సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు గారా ప్రకాష్ తెలిపారు. జనరల్ సెక్రటరీ బి విజయ్‌కుమార్, ఎంపిటిసి బైపా శ్రీను, పోలినాటి అప్పారావు, రాజు, కశింకోట శ్రీను, గారా శ్రీను పాల్గొన్నారు.

అపారిశుధ్యంతో అవస్థలు

ఎక్కడికక్కడే పూడుకుపోయిన మురుగు కాలువలు

దుర్గంధం, దోమల బెడదతో జనం ఇక్కట్లు

పట్టించుకోని పంచాయతీ పాలకమండలి, అధికారులు

అంబేద్కర్ విగ్రహం వద్ద చెత్తాచెదారంతో నిండిన కాలువ

అంబేద్కర్ కాలనీలో పూడుక పోయిన కాలువ

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామంలో పారి శుద్యం నిర్వహణ అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మురుగు నీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టక పోవడంతో కాలువల నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వ్యాప్తి పెరిగి ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. పంచాయతీలోని 16 వార్డుల్లో 22 వేలకు పైగా జనాభా ఉన్నారు. గ్రామంలో రాజ మార్గం వీధిలో మురుగు నీటి కాలువలు చెత్తాచెదారంతో, ఎక్కడిక్కడ మురుగునీరు నిల్వ చేరి కాలువలు తీవ్ర దుర్గంధభరితంగా మారాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వెల్లంకి వీధి, తోడ పెద్ది వీధి వరకూ. అలాగే అంబేద్కర్ కాలనీ -1 లలో కాలువలనీన ఎక్కడిక్కడ చెత్తతో నిండి మురుగు నీరు దిగువకు పారడం లేదు. పట్టించుకోవాల్సిన పంచాయతీ పాలకులు గ్రూప్‌ల గోలతో బిజీగా ఉండగా, కార్యాలయంలో పని చేస్తున్న పర్యవేక్షణ సిబ్బంది, అధికారులు ప్రజాసమస్యలపై కనీసం కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేజర్ పంచాయతీ అయినప్పటికీ ఇన్‌ఛార్జ్ కార్యదర్శితో కాలయాపన చేస్తుండడంతో ఆయన ఎప్పుడు వస్తూన్నారో, ఎంతసేపు ఉంటారో, ఎప్పుడూ పోతున్నారో తెలియని పరిస్థితి ఉంది. సర్పంచ్ నుంచి ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎమ్మెల్యే అధికార పార్టీకి చెందిన వారైనా పంచాయతీకి పూర్తి స్థాయి కార్యదర్శిని నియమించుకోలేని స్థితిలో ఉన్నారన్నా విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో కనీసం నెలకో, రెండు నెలలకో బ్లీచింగ్, ఫైనాయిల్ వంటివి చల్లి దోమల నివారణకు చర్యలు చేపట్టే పంచాయతీ పాలకులు, నేడు ఆ దిశగా చొరవ చూపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మేజర్ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ పాలకమండలి, అధికారులు చొరవ చూపి తగు చర్యలు చేపట్టాలని

ఒప్పంద నిబంధనల ఉల్లంఘనలపై
దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార: విశాఖపట్నం చినగదిలి మండలం ఎండాడ గ్రామ సర్వే నెంబర్ 106లో కేంద్ర పర్యావరణ అటవీ, వాతావరణ మార్పులు శాఖ, ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఉత్తర్వులు ఉల్లంఘిస్తూ, విఎంఆర్‌డిఎ ఒప్పంద నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాణిజ్య సముదాయాల నిర్మాణాలపై స్వతంత్ర దర్యాప్తును నియమించాలని జనసేనకార్పొరేటర్ మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. పౌర గ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తిస్తే ప్రభుత్వ శాఖలు ఇచ్చిన అన్ని అనుమతులను వెంటనే రద్దు చెయ్యాలన్నారు. గుడ్లవానిపాలెం అటవీ శాఖ నుంచి 4 హెక్టార్ల విస్తీర్ణం అంటే సుమారుగా పది ఎకరాల భూమిని కార్తీకవనం పర్యావరణ పర్యాటక ప్రాజెక్ట్ క్రింద విఎంఆర్‌డిఎ తీసుకుందని తెలిపారు. వారి నుంచి 2014 ఆగస్టు 10వ తేదీన ఎంఎజి లీజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పర్యావరణ పర్యాటక ప్రాజెక్ట్ నిర్మాణాలు చేస్తామని అప్పటి విశాఖ నగర అభివృద్ధి సంస్థ నుంచి 20 సంవత్సరాలకు అభివృద్ధి ఒప్పందం చేసుకున్నారని వివరించారు. ప్రాజెక్ట్ యొక్క మొత్తం విస్తీర్ణం 10 ఎకరాలు అటవీ శాఖ రికార్డులలో "ఫారెస్ట్"గా ఉందని తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పివిఎస్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు బిఎస్‌పి రాజ్యాధికార బహిరంగ సభ

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తిలో బుధవారం నిర్వహించే బహుజన సమాజవాద పార్టీ రాజ్యాధికార బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బోను కృష్ణ పిలుపునిచ్చారు. పెందుర్తి మండల పరిషత్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు అండగా బహుజన సమాజవాద పార్టీ ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో కులాల పేరు చెప్పి ఉత్తుత్తి హామీలే పలు పార్టీల నాయకులు ఇస్తున్నారని ఆరోపించారు. 52 శాతం మంది ఉన్న బీసీలకు బిఎస్‌పి న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

గణబాబు కుమారుని దంపతులను
ఆశీర్వదించిన వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి -గోపాలపట్నం : భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్యసింహ దంపతులను వారి నివాసంలో ఆశీర్వదించారు. నవదంపతులకు శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పీలా గోవిందసత్యనారాయణ, మావురి వెంకటరమణ, కంకటాల మల్లిక్ ఉన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన సాగించాలని ఎంఇఒ కె.నరేష్ సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంగా హెచ్ ఎమ్.రాణీలలిత ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించే భాషోపాధ్యాయుల పాఠశాల సముదాయ తరగతులను ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యసనా సామర్థ్యాలపై ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. సకాలంలో నిర్దేశిత సిలబస్‌ను పూర్తి చేయాలని , విద్యార్థులలో సామర్థ్యాలను అంచనా వేయడానికి బేస్‌లైన్ టెస్టు నిర్వహించాలన్నారు. బోధన, సాధనాపీరియడ్ లను నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థిపై, ముఖ్యంగా చదువులో వెనుకబడిన వారిపై వ్యక్తిగత శ్రద్ధ చూపాలని చదవడం, రాయడంపై దృష్టి సారించాలన్నారు అభ్యసనంలో .విద్యార్థులు ఎదుర్కొంటున్న లోపాలను గుర్తించి బోధన చేయాలన్నారు. శిక్షణ తరగతులకు రిసోర్స్ పర్సన్‌గా కె.సత్తిబాబు, వి.రామకృష్ణ వ్యవహరించారు. స్థానిక హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు టి.వి.రమణ,.పెదబోదుగల్లం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల నుంచి 50 మంది భాషోపాధ్యాయులు హాజరయ్యారు.

ఎన్ఎంయు రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆర్‌టిసిలో 1/2019 సర్క్యులర్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపిఎస్ ఆర్‌టిసి ఎన్ఎంయు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సంఘం రాష్ట్ర కార్యదర్శులు పిపిఎం.రాజు, జిఆర్.రావు మాట్లాడారు. ఎఎస్‌లు ఇవ్వాలని, అన్ని కేటగిరీల్లోని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
IA.134/2023, 135/2023, 136/2023 in OS No.204/2017

Between:- **Periyala Saradha and anothers**
--Petitioners/Plaintiffs
And:- **Periyala Srinivasa Ramanuja Jeyyar and others**
--Respondents/Defendants.
To,
Proposed defendants 5 to 8:
R-5) Nadamuni Murali, S/o late Tirumala rao, Hindu, aged 41 years,, residing at Gandhi nagar, near government veterinary Hospital, Anakapalli, Visakhapatnam district.
R-6) Nadamuni Kirnmai, D/o late Tirumala rao, Hindu, aged 39 years, -do-
R-7) Pfandira Kumar, S/o late Tirumala rao, Hindu, aged 38 years, -do-
R-8) Pradeep, S/o late Tirumala rao, Hindu, aged 38 years. -do-
Proposed defendants 5 to 8:

పై నెంబరు గల పిటిషన్స్‌లో 4వ ప్రతివాది మీ తల్లిగారు చనిపోయినందున మిమ్మల్లి పై 4వ ప్రతివాది తరుపున ప్రపోజ్‌డ్ ప్రతివాదులుగా పై దావాలో చేర్చమని పై వాదులు పై పిటిషన్స్ దాఖలు చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం **తేది 27-11-2023న వాయిదా అయి ఉన్నది.** సదరు పిటిషన్‌లో ఎవరికైన ఎటువంటి అభ్యంతరములున్నచో పై కోర్టువారి ఎదుట **ఉదయం 10.30 గంll నిll ల లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియ జేయవలెను. లేనియడల మీ పరోక్ష మందు తీర్మానించబడును.

**\\ By court order **

కె. శంకరరావు
న్యాయవాది, శ్రీకాకుళం,
ఫోన్: 9491567435.

నోటీసు
మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా
IA No..4/2022 OS No..219/2008
బిట్వీన్..
చిమట ఏడుకొండలు (డైడ్) అండ్ ఆదర్స్....పిటీషనర్
And
నర్రా వీరయ్య.. వగైరాలు ... రెస్పాండెంట్స్
To
R4 : నర్రా వాణి, W/o వీరయ్య, D.no. 10-11-341, గాజువాక,విశాఖపట్నం, విశాఖ జిల్లా,
R5 : నర్రా సూర్య నాగ కుమారి, D/o వీరయ్య D. no.10-11-341, గాజువాక, విశాఖపట్నం, విశాఖ జిల్లా,
R6: నర్రా పద్మ, D/o వీరయ్య, Dno.10-11-341 గాజువాక, విశాఖపట్నం, విశాఖ జిల్లా,
R7: నర్రా ఫణీంద్ర ప్రసాద్ S/o వీరయ్య D.no. 10-11-341, గాజువాక, విశాఖపట్నం, విశాఖ జిల్లా.
పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ No 4 to 7 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 28-11-2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా28/11/2023 **ఇట్లు,**
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791,

నోటీసు
మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కృష్ణాజిల్లా,
IA No..5/2022 OS No..219/2008
బిట్వీన్..
చిమట ఏడుకొండలు (డైడ్) అండ్ ఆదర్స్....పిటీషనర్
And
నర్రా వీరయ్య.. వగైరాలు. .... రెస్పాండెంట్స్
To
R4 : నర్రా వాణి, W/o వీరయ్య, D.no. 10-11-341, గాజువాక,విశాఖపట్నం, విశాఖ జిల్లా,
R5 : నర్రా సూర్య నాగ కుమారి, D/o వీరయ్య D. no.10-11-341, గాజువాక, విశాఖపట్నం, విశాఖ జిల్లా,
R6: నర్రా పద్మ, D/o వీరయ్య, Dno.10-11-341 గాజువాక, విశాఖపట్నం, విశాఖ జిల్లా,
R7: నర్రా ఫణీంద్ర ప్రసాద్ S/o వీరయ్య D.no. 10-11-341, గాజువాక, విశాఖపట్నం, విశాఖ జిల్లా.
పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ No 4 to 7 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 28-11-2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా28/11/2023 **ఇట్లు,**
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791,

ఫొటో మార్ఫింగ్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : ఇటీవల పోలీసులు విడుదల చేసిన చెడ్డీ గ్యాంగ్ లిస్టులో తన ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ నెల 13న నర్సీపట్నం టౌన్ పోలీసులు చెడ్డీగ్యాంగ్‌పై ప్రజలను అప్రమత్తం చేయాలనే ఉద్దేశ్యంతో చెడ్డీ గ్యాంగ్ ఫొటోలతో కూడిన పోస్టర్లను వివిధ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారన్నారు. అయితే నర్సీపట్నం టౌన్ పోలీసులు పోస్టు చేసిన ఒరిజనల్ పోస్టర్‌లో తన ఫొటోను మార్ఫింగ్ చేసి 28వ వార్డు వైసిపికి చెందిన తానేటి జాన్ జాన్సన్ అనే వ్యక్తి మన నర్సీపట్నం(ఓల్డ్ అండ్ ఒరిజినల్) వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారన్నారు ఈ పోస్టుకు వెలగా జగన్నాథం (నర్సీపట్నం టౌన్, బిజెపి అధ్యక్షులు) లైక్ కొట్టి సమర్థించారన్నారు. ఆ గ్రూపు అడ్మిన్ సుతాపల్లి శ్రావణ్, ఆ పోస్టును ఖండించకుండా, తొలగించకుండా, అలాగే ఉంచడం ద్వారా పరోక్షంగా ప్రోత్సహించారన్నారు. తన మర్యాద, మనుగడకు, తన కుటుంబ పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించిన పోస్ట్‌ను సోషల్‌మీడియాలో వైరల్ చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు కోరారు.

కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- ఎస్ రాయవరం : స్థానిక జెడ్‌పిహెచ్.స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు మండలంలోని సర్వసిద్ది పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్. వాసంతి ఆదేశాలు మేరకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. మంగళవారం పిహెచ్‌సి ఆరోగ్య విస్తరణ అధికారి టి.నాగేశ్వరరావు, పిహెచ్ఎన్. ఎం.రత్న సఖి పర్యవేక్షణలో లెప్రసి వ్యాధి లక్షణాలు, వ్యాధి బారిన పడకుండా తీసుకోవాలిన జాగ్రత్తలు వివరించారు. అలాగే ఎనీమియా బారిన పడకుండా పోషకాహారం తీసుకోవాలని ఫ్యామిలీ ఫిజీషియన్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు పిఎన్‌విఎస్. ప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ జి.కొండబాబు, సచివాలయం హెల్త్ సెక్రటరీ పి.నూకరత్నం, ఆశా కార్యకర్తలు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు 'శ్రీప్రకాష్' విద్యార్థిని తనూజ

తనూజను అభినందిస్తున్న నరసింహారావు

ప్రజాశక్తి - పాయకరావుపేట : జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని కర్రి తనూజ ఎంపికైనరని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు కర్నూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ – 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో విశాఖపట్నం జిల్లాతరుపున ఆడిన శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని కర్రి తనూజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. వచ్చేనెల మొదటివారంలో హరియాణా రాష్ట్రం సిరసాలో జరగనున్న జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున పోటీలలో తనూజ పాల్గొంటుందన్నారు. జాతీయ హ్యాండ్‌బాల్ జట్టుకు వరుసగా రెండో ఏడాది తనూజ ఎంపికపై నరసింహారావు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. తమ కళాశాలలో విద్యార్థులకు హ్యాండ్‌బాల్ శిక్షణనిస్తున్న కోచ్ సురేష్‌ను ప్రశంసించారు. తనూజను కాలేజీ యాజమాన్యం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

అల్పపీడన వర్షాలతో అన్నదాతల్లో ఆందోళన

పొలంలో తడిసిపోతున్న కోసిన వరి చేను

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలంలో పలు గ్రామాలలో వరికోతలు మొదలైన తరుణంలో వాతావరణంలో వచ్చిన మార్పులతో రైతులలో ఆందోళన మొదలైంది. మంగళవారం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై చీకటిగా మారింది. చిన్న పాటి ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో ఇప్పటికే వరికోతలు మొదలెట్టిన కొత్తకోట, దిబ్బలపాలెం, కన్నం పేట తదితర ప్రాంతాలలో చేను తడిసిపోవడంతో రైతులలో అలజడి మొదలైంది. కష్టపడి పండించిన పంట చేతికి అంది వచ్చే సమయానికి ఇలా వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిపనలు ఎండేవరకు చూడకుండా తాత్కాలికంగా కోసిన మడుల్లోనే వరి కుప్పలుగా పెడుతున్నారు. ఇంతవరకూ వర్షాభావ పరిస్థితులు వెంటాడగా, అష్టకష్టాలు పండించిన వరిచేను, ఇలా అవాంఛిత వర్షాల తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు...

మోసకారి కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రేమ పేరిట దళిత మహిళను మోసగించిన కానిస్టేబుల్ కె.సత్యనారాయణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు డిమాండ్ చేశారు. విధుల నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా అరెస్ట్ చేయాలని కోరారు. మంగళవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితురాలు పార్వతిని ప్రేమిస్తున్నట్లు నటించి, పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి, శారీరకంగా వాడుకొని, దళిత మహిళ అని తెలిసి పెళ్లికి నిరాకరించిన ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిందితుడు బక్కన్నపాలెంలోని 16వ బెటాలియన్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే బాధితురాలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెల్ ఎసిపికి ఫిర్యాదు చేసినా స్పందన రాలేదన్నారు. కేసు నుంచి నిందితున్ని తప్పించడానికి ఎఫ్ఐఆర్‌లో సరైన సెక్షన్ పొందుపరచలేదని, నిందితుని పేరు కూడా ప్రస్తావించలేదని అన్నారు. కానిస్టేబుల్ సత్యనారాయణ అన్నయ్య బాధితురాలిని ఫోన్‌లో కులం పేరుతో తిట్టిన రికార్డు ఉందని, ఆ విషయాన్ని ఫిర్యాదులో పోలీసులకు చెప్పినా అతని పేరు చేర్చలేదని అన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జాయింట్ సెక్రటరీ ఎం.సుబ్బారావు, బాధితురాలు పార్వతి పాల్గొన్నారు.

హెటిరో పైప్‌లైన్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారుల నిరసన

ప్రజాశక్తి- నక్కపల్లి : హెటిరో కొత్త పైపులైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేట సముద్రతీరంలో మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు ఆధ్వర్యంలో మత్స్యకారులు నిరసన చేపట్టారు. హెటిరో.కొత్త పైపులైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో అనుమతులు లేకుండా హెటిరో యాజమాన్యం అక్రమంగా పైపులైన్ వేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అండదండలతో హెటిరో డ్రగ్స్ యాజమాన్యం జిల్లా అధికారులపై తీవ్రంగా ఒత్తిడి తెచ్చి చట్టాలు, నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి అక్రమంగా పైపులైను వేయడం దుర్మార్గమన్నారు. దీనినితీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మత్స్యకారుల జీవన విధానాన్ని దష్టిలో పెట్టుకుని,కొత్త పైపులైన్ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మత్స్యకార దినోత్సవాలు జరుపుకునే అవకాశం లేకుండా, సముద్రతీరాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చి మత్స్యకారుల ఉపాధికి గండికొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు హెటిరో .కొత్త పైప్‌లైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ న్యాయ పోరాటం చేస్తామన్నారు. హెటిరో కంపెనీ వ్యర్థ రసాయనాలు సముద్రంలోకి వదలడం వల్ల ఇప్పటికే మత్స్యసంపద నశించి ఉపాధికి దూరమై మత్స్యకారులు కొట్టిమిట్టాడుతుంటే, ఇక్కడే బల్క్ డ్రగ్ యూనిట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు..బల్క్ డ్రగ్ యూనిట్ ఏర్పాటుపై .రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. విశాఖలో ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.మహేష్‌బాబు, జి.సోమేశ్వరరావు, బి.నూకరాజు, సిహెచ్.సోమేష్, బి.శ్రీను, కె.కాశీ, వి.అప్పారావు, ఎం.కాశీరావు, డి.వీర్రాజు పాల్గొన్నారు.

రాజయ్యపేట తీరంలో నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

ఫార్మా పరిశ్రమలతో తీరం నాశనం

యస్ రాయవరం : తీర ప్రాంతాన్ని ఫార్మా పరిశ్రమలు నాశనం చేస్తున్నాయనిమత్స్యకార యువకుడు బంగారు చిట్టి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బంగారమ్మపాలెం గ్రామంలో జాతీయ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా మత్స్యకారుల జీవనవిధానంపై చిన్నారుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రధాన పార్టీలన్నీ మత్స్యకారులను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని చిట్టి ఆవేదన వెలిబుచ్చారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, వైస్ ఎంపిపి చోడిపల్లి అప్పన్న, సర్పంచ్ మైలిపల్లి శ్రీను, బైరా ఫౌండేషన్ వైస్ చైర్మన్ బ్రహ్మనాయుడు, డైరెక్టర్ బషీర్, మోసా అప్పలరాజు, కొవిరి వెంకటేష్, మైలిపల్లి జగ్గారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బంగారు చిట్టి

గంజాయి అక్రమరవాణాపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ

ప్రజాశక్తి -కోటవురట్ల: గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి మురళీకష్ణ వెల్లడించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ ఫిర్యాదులు, రోడ్డు ప్రమాదం వివరాలు, స్పందన ఫిర్యాదులపై చర్యలు తదితర వివరాలను పరిశీలించారు. ఫిర్యాదుదారులకు అసౌకర్యం కలగకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనుమతి లేకుండా ఇసుక, మట్టి, గ్రావెల్ తరలిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చి జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేకంగా నిఘా పెట్టి గంజాయి అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తం చేశామని, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల అమలుతోపాటు డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. గతంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల 23శాతం తగ్గినట్లు వెల్లడించారు, జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు జరిగే 43 ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు, గ్రామీణ ప్రాంతాలలో సచివాలయ పోలీసు వ్యవస్థను సద్వినియోగించుకుని ప్రధానంగా మహిళలు తమ సమస్యలను నివారించుకోవాలని సూచించారు, నర్సీపట్నం ఎఎస్పి అదిరాజ్ సింగ్ రాణా, సిఐ అప్పన్న, స్థానిక ఎస్ఐ నారాయణరావు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో రికార్డుల తనిఖీలో ఎస్‌పి మురళీకృష్ణ

బాధితులను పరామర్శించిన లోకనాథం

ప్రజాశక్తి -నక్కపల్లి : ఇటీవల అనారోగ్యంతో తండ్రిని కోల్పోయిన మండలంలో రాజయ్యపేటకు చెందిన సిపిఎం నేత మైలపల్లి జాన్ కుటుంబాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మంగళవారం పరామర్శించి, ఓదార్చారు. ధైర్యం చెప్పి , పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు . సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు ఎం.సత్తిబాబు,బి.నాగేశ్వరరావు,ఎం.మహేష్ బాబు, కె.కాశీ, పి.రమణ,కె.భూలోక, సిహెచ్.సోమేష్, జి.సోమేశ్వరరావు, వి.అప్పారావు పాల్గొన్నారు

గాయపడిన చిన్న కనకను పరామర్శించిన లోకనాథం

ఇటీవల బైక్ ప్రమాదంలో ఎడమ భుజం విరిగి, తీవ్రంగా గాయపడిన మండలంలో గునుపూడి గ్రామానికి చెందిన సిపిఎం శాఖా కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు రాయుడు చిన్న కనకను సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మంగళవారం పరామర్శించారు.

జాన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న లోకనాథం

పంచాయతీరాజ్ చట్టంపై సచివాలయ సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి -కోటవురట్ల : పంచాయతీరాజ్ చట్టంపై సచివాలయ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపిడిఒ కాశీ విశ్వనాథరావు సూచించారు.మంగళవారం మండల సమావేశం మందిరంలో సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని సూచించారు,

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి, తమ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని సూచించారు కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి భానోజీరావు, ఎఒ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొల్లాంకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అయ్యప్ప భక్తుల అదనపు రద్దీని నియంత్రించేందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం – కొల్లాం, శ్రీకాకుళం – కొల్లాం మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా 08537 శ్రీకాకుళం రోడ్–కొల్లాం వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు నవంబర్ 25 నుంచి 2024 జనవరి 27 వరకు ప్రతి శనివారం ఉదయం 11.00 గంటలకు శ్రీకాకుళం రోడ్డులో బయలుదేరి, అదే రోజు మధ్యాహ్నం 13.42 గంటలకు దువ్వాడకు చేరుకుంటుంది. మరలా13.47 గంటలకు బయలుదేరి ఆదివారం సాయంత్రం 18.00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. 08538 కొల్లాం–శ్రీకాకుళం రోడ్ వీక్లీ స్పెషల్ రైలు నవంబర్ 26 నుంచి 2024 జనవరి 24 వరకు ప్రతి ఆదివారం రాత్రి 19.35 గంటలకు కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు రాత్రి 23.00 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 23.05 గంటలకు బయలుదేరి తెల్లవారుజామున 2.00 గంటలకు శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది.

08539 విశాఖపట్నం–కొల్లాం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు నవంబర్ 29 నుంచి 2024 జనవరి 31 వరకు ప్రతి బుధవారం ఉదయం 08.20 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి గురువారం మధ్యాహ్నం 12.55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. 08540 కొల్లాం – విశాఖపట్నం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు నవంబర్ 30 నుంచి 2024 ఫిబ్రవరి 1వ తేదీ వరకు ప్రతి గురువారం రాత్రి 19.35 గంటలకు కొల్లాంలో బయలుదేరి, శుక్రవారం రాత్రి 23.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్ల సేవలను వినియోగించుకోవాలని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి కోరారు

దళిత యువకుడికి పరామర్శ

ప్రజాశక్తి -కొత్తకోట : మరో సామాజికవర్గం వ్యక్తుల దాడిలో గాయపడిన రావికమతం మండలం మర్రివలస గ్రామ దళిత యువకుడు వారా కన్నయ్య (నాయుడు)ను మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పెద్దాడ లోవరాజు, గౌరవ అధ్యక్షులు డిసిహెచ్ రాజబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితుడికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామన్నారు. బాధితునికి మెరుగైన వైద్య అందించాలని, ప్రభుత్వపరంగా రూ. 10 లక్షల ఆర్థికసాయం, ప్రభుత్వ ఉద్యోగం, రెండెకరాల భూమి ఇచ్చి ఆదుకోవాలని కోరారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేసి శిక్షించాలని డిఎస్‌పిని కోరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రామనాయుడు, జి గురు బాబు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పి.లోవ రాజు, సహాయ కార్యదర్శి పి కృష్ణ, పాల్గొన్నారు.